నిష్పక్షపాత వార్తల నిజరూపం

# నేటిధాత్రి ®

20 YEARS ANNIVERSARY

వసంతాల అక్షరోద్యమం

TELUGU DAILY

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

మంగళవారం 21-01-2025 పేజీలు : 10 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 248 రూ॥ 6.00



# ఉగాదికే లోకేష్ సీఎం

ఎక్స్‌క్లూసివ్ నేటిధాత్రి exclusive







- కేంద్ర ఆర్థిక శాఖ మంత్రిగా చంద్రబాబు నాయుడు
- ఏక కాలంలో రెండు అనూహ్య పరిణామాలు
- భవిష్యత్తు టీడీపీకి లోకేష్‌తోనే నవశకం
- కూటమి అధికారంలోకి రావడానికి లోకేష్ పాదయాత్ర దోహదం
- పార్టీకి పూర్వ వైభవం తేవడంలో లోకేష్ పాత్ర ఎంతో కీలకం



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524196, 9908658888

- పాలనా పరంగా డైనమిక్ మినిస్టర్







- మంత్రిగా లోకేష్‌కు గతంలోనే సుదీర్ఘ అనుభవం
- పాలనా పరంగా డైనమిక్ మినిస్టర్
- తెలుగు దేశం మరో వందేళ్ళు బతకాలంటే లోకేష్ సీఎం కావాలి



- ఇప్పుడు కాకపోతే ఇక ఎప్పటికీ లోకేష్ సీఎం కాలేరు
- ములాయం సింగ్‌ను ఆదర్శంగా తీసుకోవాలి
- అఖిలేష్‌ను ముఖ్యమంత్రి చేసినట్లుగా లోకేష్‌ను సీఎం చేయాలి
- కేసీఆర్ చేసిన తప్పు చంద్రబాబు చేయొద్దు
- సోనియా గాంధీకి ముందు చూపు లేకపోవడం వల్లనే రాహుల్ ప్రధాని కాలేదు
- తెలంగాణలో కేటీఆర్ పరిస్థితి చూస్తున్నాం
- జాతీయ స్థాయిలో రాహుల్ పడుతున్న కష్టం చూస్తూనే ఉన్నాం
- అవకాశం వున్నప్పుడు సరైన నిర్ణయం తీసుకోకపోతే తర్వాత ఎంత మధనపడినా ఫలితం వుండదు
- చంద్రబాబు జాతీయ రాజకీయాల మీద దృష్టి సారించాలి
- చంద్రబాబు కనుసన్నల్లో లోకేష్ రాటుదేలాలి
- ఆనాడు చంద్రబాబు సీఎం కాకపోతే తెలుగు దేశం ఇప్పటి దాకా ఉండేది కాదు
- ఇప్పుడు లోకేష్‌ను సీఎం చేయకపోతే భవిష్యత్తులో తెలుగు దేశం గురించి చెప్పుకోవడానికి ఏమీ ఉండదు
- కూటమిలో లుకలుకలు రాకముందే లోకేష్‌ను సీఎం చేయాలి
- చంద్రబాబు జాతీయ రాజకీయాలలో కీలక భూమిక పోషించాలి

10లో



# నేటిధాత్రి

నిష్పక్షపాత వార్తల నిజరూపం
20 YEARS ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం
TELUGU DAILY

మంగళవారం 21-01-2025 పేజీలు : 10 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 248 రూ॥ 6.00





## దావోస్‌లో ఇద్దరు తెలుగు సీఎంల భేటీ

హైదరాబాద్, నేటిధాత్రి : స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సుకు తెలుగు రాష్ట్రాల నుంచి ఇద్దరు

5 లో





### పెట్టుబడులు లక్ష్యంగా

# ప్రణాళికలు సిద్ధం

### దావోస్ చేరుకున్న సీఎం రేవంత్ బృందం

హైదరాబాద్, నేటిధాత్రి : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం దావోస్ చేసుకుంది. ఆయనవెంట ఐటిశృాఖ మంత్రి శ్రీధర్ బాబు, ఐటి సెక్రటరీ జయేశ్ రంజన్ ఇతర ప్రతినిధులు ఉన్నారు. సింగపూర్ పర్యటనను విజయవంతంగా పూర్తి చేసుకుని ఆదివారం రాత్రి దావోస్ పర్యటనకు బయలు దేరింది. దావోస్‌లో నాలుగు రోజుల

5 లో



## ఇండియన్ అంబాసిడర్ మృదుల్ కుమార్‌తో భేటీ

- ఏపీలో పెట్టుబడులపై చర్చించిన చంద్రబాబు, లోకేశ్
- ఫార్మరంగం పెట్టుబడులకు ప్రోత్సహించాలని వినతి



అమరావతి, నేటిధాత్రి : దావోస్ పర్యటనలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బిజీబిజీగా ఉన్నారు. జ్యూరిచ్ విమానాశ్రయం నుంచి హిల్టన్ హోటల్‌కు సీఎం

5 లో



## రాహుల్‌గాంధీకి ఊరట

### క్రిమినల్ కేసు విచారణను నిలిపివేసిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ, నేటిధాత్రి : కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి భారీ ఊరట లభించింది. కేంద్ర

5 లో

## సఫాయి అన్నకు సలాం కొట్టిన ఒకే ఒక్కడు కేసీఆర్

- కేసీఆర్ పాలనలో హ్యాపీగా కార్మికులు
- మూడుసార్లు జీతాలు పెంచిన దేవుడు కేసీఆర్
- అంగన్‌వాడీల జీతం రూ. 4500 ఉంటే రూ. 13650కు పెంచాం
- మాజీ మంత్రి కేటీఆర్



హైదరాబాద్, నేటిధాత్రి : ఈ రాష్ట్రంలో పని చేసే కార్మికుల అభివృద్ధి కోసం నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో కృషి చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ తెలిపారు. సఫాయి అన్న.. నీకు సలాం అన్న సీఎం ఈ దేశంలో ఎవరూ లేరు.. కేవలం కేసీఆర్ మాత్రమే అని కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ కార్మిక విభాగం క్యాలెండర్ ఆవిష్కరణ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. కేసీఆర్ హమాలీలు, ఆటో డ్రైవర్ల కోసమే కాదు.. అందరి కోసం

5 లో

## ఏపీ డిప్యూటీ సీఎంకు పటిష్ట భద్రత

- డ్రోన్ ఎగిరివేతపై దర్యాప్తు చేస్తున్నాం
- ద్వారకా తిరుమల రావు



రాజమండ్రి, నేటిధాత్రి : ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు పటిష్ట భద్రతను కల్పిస్తున్నామని ఏపీ డీజీపీ ద్వారకా తిరుమల రావు తెలిపారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ పవన్ భద్రతపై ప్రతీ అంశాన్ని సీరియస్‌గా తీసుకున్నామన్నారు. ఉప ముఖ్యమంత్రి ఇంటిపై డ్రోన్ ఎగురవేయడంపై విచారణ చేస్తామని.. పవన్ ఇంటిపై డ్రోన్ ఎగిరిందా? లేదా? అన్నది నిర్ధారిస్తామని చెప్పారు. ఇక పవన్ కళ్యాణ్ ఏజెన్సీ పర్యటనలో భద్రతాపరంగా ఎలాంటి లోపం లేదని

5 లో



## ఆర్జీకర్ దోషికి జీవిత ఖైదు

కోల్‌కతా, నేటిధాత్రి : కోల్‌కతాలోని ఆర్ జీ కర్ మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ ట్రెయినీ వైద్యురాలు

5 లో



## సైఫ్‌పై దాడి నిందితుడిని పట్టించిన యూపీఐ పేమెంట్

ముంబై, నేటిధాత్రి : నేరానికి పాల్పడిన వ్యక్తి ఎంత తెలివిగా తప్పించుకుని పారిపోయినా పోలీసుల డేగ కన్నుకు ఎక్కడో

5 లో

## మళ్లీ తెలంగాణలో పడిపోతున్న ఉష్ణోగ్రతలు

హైదరాబాద్, నేటిధాత్రి : తెలంగాణ వ్యాప్తంగా చల్లని గాలులు వీస్తున్నాయి. పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్‌కే

5 లో



## సీఎం రేవంత్ మాటలు కోటలు.. చేతలు గల్లీ కూడా దాటవు

### రాష్ట్రంలో కనీసం జీతాలు కూడా ఇవ్వలేని స్థితి : హరీశ్‌రావు

హైదరాబాద్, నేటిధాత్రి : సీఎం రేవంత్‌రెడ్డి మాటలు కోటలు దాటుతాయని కానీ చేతలు మాత్రం గల్లీ కూడా దాటదని, ప్రతి నెలా మొదటి తారీఖున ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు చెల్లిస్తున్నామన్న సీఎం, మంత్రుల మాటలు నేతి బీరకాయలో నెయ్యిచందంగా మారాయని అనేకసార్లు రుజువయ్యాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులకే కాదు.. మహిళల హక్కులను కాపాడే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన మహిళా కమిషన్ సభ్యులకు గత సంవత్సర కాలం నుంచి రేవంత్ రెడ్డి ప్రభుత్వం జీతాలు ఇవ్వడం

5 లో



## కవితమ్మ డాక్టర్‌కు చూపించుకుంటే మంచిది

### పసుపుబోర్డు వ్యాఖ్యలపై రఘునందన్ రావు సెటైర్లు

సంగారెడ్డి, నేటిధాత్రి : పసుపు బోర్డు తమ వల్లే వచ్చిందన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితపై బీజేపీ ఎంపీ రఘునందన్ రావు సెటైర్లు వేశారు. కవిత మంచి డాక్టర్ కు చూపెట్టుకుని తర్వాత మాట్లాడాలని సూచించారు. జైల్లో ఉన్నప్పుడు కవిత ఆరోగ్యం బాగోలేదని వార్తలు వచ్చాయి... చెల్లె కవిత ఇప్పటికి ఆస్పత్రుల చుట్టూ తిరుగుతుంది... మంచి డాక్టర్ కి చూపిస్తే ఆమె ఆరోగ్యం బాగుపడుతుంది. ఆ తర్వాత ప్రెస్ మీట్ పెడితే బాగుంటుందని రఘునందన్ రావు అన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు కేటీఆర్ కి రైతులు ఎందుకు గుర్తుకు రాలేదని రఘునందన్ రావు ప్రశ్నించారు. ఎర్రవల్లి ఫామ్ హౌస్ చుట్టూ ఉన్న గ్రామాల్లో

5 లో



## జగన్ బెయిల్ రద్దు కేసులో కీలక పరిణామం

- ధర్మాసనాన్ని మార్చిన సుప్రీం కోర్టు
- విచారణ 27వ తేదీకి వాయిదా

న్యూఢిల్లీ, నేటిధాత్రి : జగన్ బెయిల్ రద్దుకు సంబంధించి ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామ రాజు దాఖలు చేసిన పిటిషన్ పై సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. జగన్ కేసులను విచారిస్తున్న ధర్మాసనాన్ని సుప్రీంకోర్టు రిజిస్ట్రీ మరోసారి మార్చింది. ప్రస్తుతం జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ పంకజ్ మిత్తల్ ధర్మాసనం ఈ కేసులను విచారణ జరుపుతుంది. సుప్రీంకోర్టు నిర్ణయంతో జస్టిస్ బి.వి. నాగరత్న, జస్టిస్ సతీశ్ చంద్రశర్మ ధర్మాసనానికి జగన్ కేసుల ట్రయల్ విచారణను మారింది. 12 ఏళ్లుగా ట్రయల్ అడుగు కూడా ముందుకు కదలలేదని డిప్యూటీ స్పీకర్ రఘురామరాజు తరపు న్యాయవాది వాదించారు.

అయితే సీబీఐ తరపు సీనియర్ న్యాయవాది మరో కేసులో వాదనలు వినిపిస్తున్నందున ఈ కేసుకు సంబంధించి వచ్చే వారానికి వాయిదా వేయాలని సీబీఐ తరపు న్యాయవాది కోరడంతో కేసు విచారణను వచ్చే సోమవారం చేపడతామని జస్టిస్ వీవీ నాగరత్న, జస్టిస్ సతీష్ చంద్ర శర్మ ధర్మాసనం తేల్చింది.

పదేళ్లుగా కేసు విచారణ కొనసాగుతున్నప్పటికి ఒక్క డిశ్చార్జి అప్లికేషన్ కేడా డిస్పోస్? చేయలేదని రఘురామ తరుపు న్యాయవాది సుప్రీంకోర్టుకు తెలుపుతూ.. ఈ విషయంలో సీబీఐ, నిందితులు ఇద్దరు కుమ్మక్కయ్యారని అనుమానం వ్యక్తం చేశారు. డిశ్చార్జి పిటిషన్లపై వాదనలు విన్న ఐదుగురు జడ్జిలు ఎలాంటి నిర్ణయం వెల్లడించకుండానే ట్రాన్సఫర్? అవుతున్నారనని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. ఇంతవరకు ఒక్క డిశ్చార్జ్ అప్లికేషన్‌పై తుది నిర్ణయం వెలువడకపోవడంతో కుట్రకోణం దాగి ఉందనే సందేహంతో రఘురామ తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. గత పదేళ్లుగా జగన్ బెయిల్‌పై ఉన్నారని.. సుప్రీం కోర్టు, హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినప్పటికీ ట్రయల్‌లో జాప్యం జరుగుతూనే ఉందని.. కేసులో వాదనలు వినిపించేందుకు కొంత సమయం కావాలని సీబీఐ తరపు న్యాయవాది కోరారు.

## తెలంగాణలో బీర్ల సరఫరా పునరుద్దరణ

### ప్రకటన విడుదల చేసిన యూబి సంస్థ





హైదరాబాద్, నేటిధాత్రి : తెలంగాణలో అతిపెద్ద బీర్ల తయారీ సంస్థ యునైటెడ్ బ్రూవరీస్ లిమిటెడ్ (యూబీఎల్) సంస్థ బీర్ల సరఫరాను పునరుద్ధరించింది. ఈ మేరకు సోమవారం ఓ ప్రకటన విడుదల చేసింది. ప్రభుత్వ హామీతో బీర్ల సరఫరాను పునరుద్ధరిస్తున్నట్లు పేర్కొంది. ధరల పెంపు, బకాయిలపై ప్రభుత్వమే నిర్ణయం తీసుకుం టుందని తెలిపింది. గత రెండేళ్ల నుంచి రూ. 702 కోట్ల బకాయిల్ని కార్పొరేషన్ విడుదల చేయకపోవడం, బీరు మూల ధరను సవరించాలని ఎన్నిసార్లు విన్నవించినా ప్రభుత్వం పట్టించుకోక పోవడంతో బీర్ల సరఫరాను యూబీఎల్ నిలిపివేసిన సంగతి తెలిసిందే. రాష్ట్రంలో ఆరు బీర్ల తయారీ సంస్థలున్నా మార్కెట్లోకి వచ్చే వాటిలో 75 శాతం వాటా యూబీఎల్‌దే. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడింది. దీంతో మద్యం ధరల పెంపు అంశంపై హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి ఆధ్వర్యంలో ఓ కమిటీని ఏర్పాటు చేసింది. కమిటీ సిఫారసుల మేరకు నిర్ణయం తీసుకుంటామని ప్రభుత్వం హామీ ఇవ్వడంతో యూబీఎల్.. సరఫరాను పునరుద్ధరించింది.

## ఉత్తరాది భక్తుల కోసమే నమూనా ఆలయం

### ప్రయాగరాజ్ ఆలయంలో పూజలు చేసిన ఛైర్మన్





తిరుమల, నేటిధాత్రి : ఉత్తరాది భక్తుల కోసం ప్రయాగ్‌రాజ్‌లో మహాకుంభ మేళా సందర్భంగా శ్రీవారి నమూనా ఆలయం ఏర్పాటు చేసినట్లు టీటీడీ ఛైర్మన్ బి.ఆర్.నాయుడు తెలియజేశారు.

5 లో

నేటిధాత్రి
జిల్లాల అనుబంధం
21-01-2025 మంగళవారం

## 10వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు



నిజాంపేట,నేటిధాత్రి :
నస్కల్ కు రోడ్డు వేయాలని 10 రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన రాకపోవడం బాధాకరమని నస్కల్ గ్రామస్తులు మండిపడ్డారు. ప్రభుత్వము స్పందించని ఎడల ధర్నాలు రాస్తారోకోలు, వంటావార్పు , తెలంగాణ కోసం ఏ విధంగా కొట్లాడినామో ఆ విధంగానే కొట్లాడడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఇంకా వినూత్న రీతిలో కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెట్టు రాజు, దొంతరమైన దుర్గయ్య, మెట్టు లింగం, కుమ్మరి నరేష్, ఆకుల రమేష్ గౌడ్, ఎండి రహీం, దొంతరమైన శ్రీకాంత్, పోలు శ్రీనివాస్ చిన్న తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద ఎక్లరాలో పద్మశాలి సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



కామారెడ్డి/మద్నూర్, నేటిధాత్రి :
కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం మద్నూర్ మండలం పెద్ద ఎక్లరా గ్రామంలో మార్కండేయ మందిరంలో సోమవారం పద్మశాలి సంఘం 2025 క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. పెద్ద ఎక్లరా పద్మ శాలి సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గ్రామ పద్మశాలి సంఘం అధ్యక్షుడు మెరిగే వార్ శ్రీనివాస్ సెక్రటరీ శక్కర్ కోట కిసాన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సంఘం నాయకులు పాల్గొని క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మెరిగే వార్ శ్రీనివాస్ మాట్లా దుతూ ఫిబ్రవరి 1న జరిగే మార్కండేయ జయంతిని ఘనంగా జరపాలని నిర్ణయించారు. పద్మశాలీలు తమ కృషి, పట్టుదల, నైపుణ్యంతో ప్రత్యేకతను చాటుకుంటున్నారు. వారి చేతివృత్తి, చేనేత కళలు ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందాయి అన్నారు.కాలమాని మనిషి జీవితంలో ఎంతో అవసరమని అన్నారు. ఉదయం లేవగానే క్యాలెండర్ లోతిథి వార నక్షత్రలతో పాటుతేదీ పండుగలుచూసి దైనందిన కార్యక్రమాలు నిర్వహిస్తారని అన్నారు. పండుగలు సంఘటితంగా జరగాలి, ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు మెరిగే శ్రీనివాస్ సెక్రెటరీ శక్కర్ కోట కిషన్ పోశెట్టి గాడప్ వార్ వేంకంట్ పట్వారి శ్రీకాంత్ బిజావార్ వెంకటరమణ బీజవార్ వెంకటేశం బి.రాములు వినాయక్ జి. బాలాజీ భాస్కర్ శక్కర్ కోట శ్రీనివాస్ పద్మశాలి కుటుంబ సభ్యులు ఉన్నారు.

## గంజాయి, మత్తు పదార్థాలను తరమి కొట్టడంలో
# విద్యార్థులు భాగస్వామ్యం కావాలి

➤పరీక్షల సమయంలో ఒత్తిడిని అధిగమించడానికి మెడిటేషన్,యోగ వంటివి అలవర్చుకోవాలి ➤ విద్యార్థినిలు మీ భద్రతకు సంబంధించిన సమస్యలపై నిర్భయంగా ఫిర్యాదు చేయండి ➤ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



సిరిసిల్ల (నేటిధాత్రి) :
సిరిసిల్ల పట్టణం పద్మనాయక ఫంక్షన్ హాల్లో విద్యార్థులకు పదవ తరగతి పరీక్షలపై, గంజాయి లాంటి మత్తు పదార్థాలపై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై విద్యార్థులకు దిశానిర్దేశం చేయడంతో పాటు విద్యార్థులకు వాలీబాల్స్ అందజేషి,తెలంగాణ స్టేట్ యాంటీ నార్కొటిక్ బ్యూరో అధికారులతో కలసి "సే నో టు డ్రగ్స్" కి సంబంధించిన పోస్టర్స్ ఆవిష్కరించిన ఎస్పీ. ఈ సందర్బంగా ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులు గంజాయి, మత్తు పదార్థాలను తరిమికొట్టడంలో భాగస్వామ్యం కావాలని,మాధకద్రవ్యాల నిర్మూలానే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని అందులో భాగంగా జిల్లాలో విద్యార్థులు,ఉపాధ్యాయుల భాగస్వామ్యం తో యాంటీ డ్రగ్ క్లబ్స్ ఏర్పటు చేసి జిల్లాలోని అన్ని పాఠశాలలో, కళాశాలలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నన్నారు. ప్రతి విద్యార్థి యాంటీ డ్రగ్ సైనికుడిగా ఉంటూ జిల్లాలో గంజాయి లాంటి మత్తు పదార్థాలను తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు.గంజాయి కి సంబంధించిన సమాచారం కోసం తెలంగాణ స్టేట్ యాంటీ నార్కొటిక్ బ్యూరో నెంబర్ 87126 71111 లేదా జిల్లా టాస్కోర్స్ సి.ఐ 87126 56392 నంబర్లు కు పోన్ ద్వారా తెలియజేయాలని కోరారు. విద్యార్థిని,విద్యార్థులు జీవితంలో ఉన్నత విజయాలను చేరుకోవడానికి హార్డ్ వర్క్ యే ప్రధాన అస్త్రం అని,కష్టపడే తత్వమే విజయాల దరికి చేరుస్తుందన్నారు. ఎలాంటి పరిస్థితుల్లోనైనా తమ ఎంచుకున్న లక్ష్యం కోసం చేసే ప్రయత్నాలను మధ్యలో నిలిపివేయకుండ ఆత్మవిశ్వాసంతో క్రమశిక్షణతో,ప్రణాళికతో ముందు కెళ్లాలన్నారు.ప్రతి విద్యార్థి ఒక సారి చేసిన తప్పును మళ్లీ చేయకుండ ఆ తప్పులు నుండి నేర్చుకొని విజయాలు సాధించాలని,విద్యార్థులు ఎప్పుడు తమకు తామే పోటీ అనుకోవాలే తప్ప ఇతరులతో తమను తాము దేనిలోనూ పోల్చుకోవద్దని సూచించారు.పరీక్షలలో మార్కులు తక్కువ, మధ్యస్థంగా వచ్చిన ఎవరు బాధపడనవసరం లేదని, గొప్ప గొప్ప స్థాయికి వచ్చినా వారంతా అవ్వరేజ్ స్టూడెంట్స్ అన్న విషయాన్ని విద్యార్థులకు గుర్తు చేశారు.ప్రతి విద్యార్థి ఒత్తిడిని అధిగమించడానికి యోగ, మెడిటేషన్, బుక్స్ చదవడం లాంటివి అలవర్చుకోవలన్నారు. విద్యార్థిని విద్యార్థుల సోషల్ మీడియా (ఫేసుబుక్, ఇన్స్టాగ్రామ్)కు దూరంగా ఉండాలని,ప్రస్తుతం మహిళలపై వేధింపులు అఘాయిత్యాలు,సోషల్ మీడియా వేధింపులు ఆన్లైన్ వేధింపులు సైబర్ క్రైమ్స్, ఆన్లైన్ ఫ్రాడ్స్ ఎక్కువగా జరుగుతున్నాయని ఇలాంటి వాటికి దూరంగా ఉండాలని, మహిళలు యువతులు ఎలాంటి సమస్య ఉన్న నిర్భయంగా షీ టీమ్ నంబర్ 87126 56425 సమాచారం ఇవ్వగలరని, సమాచారం అందించిన వారి యొక్క వివరాలు గోప్యంగా ఉంచడతాయని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి , నార్కోటక్ బ్యూరో డిఎస్పీ ఉపేందర్, సి.ఐ కృష్ణ, సిబ్బంది, పాటశాల యాజమాన్యం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రయాణ భద్రత అందరి బాధ్యత

నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డా.కే.రాజేష్ రెడ్డి.



నాగర్ కర్నూల్ /నేటిధాత్రి :
వాహనదారులు మితిమీరిన వేగంతో వాహనాలలో ప్రయాణించి రోడ్డు ప్రమాదాలకు గురై కుటుంబ సభ్యులకు తీరని దుఃఖాన్ని కలిగిస్తున్నారని.. తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని..నాగర్ కర్నూల్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి సోమ వారం అన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ప్రయాణికుడు రోడ్డు భద్రత నియమ నిబంధనలు పాటించి క్షేమంగా ఇంటికి చేరుకోవాలన్నారు. పట్టణంలోని క్యాంపు కార్యాలయం.. రోడ్ సేఫ్టీ ఆర్గనైజేషన్-నాగర్ కర్నూల్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో.. రోడ్డు భద్రత-ప్రజల క్షేమంపై పోస్టరును ఎమ్మెల్యే విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కొత్త శ్రీనివాసులు,వెంకటేష్, సుమంత్,రాజశేఖర్ శర్మ, శ్రీశైలం,గంధం రాజు,గౌస్, ఖాజా, రాజు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు



కల్వకుర్తి/ నేటిధాత్రి :
కల్వకుర్తి నియోజకవర్గంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో.. ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందజేస్తుందని కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాయతి విజయ్ కుమార్ రెడ్డి సోమవారం అన్నారు. ఆయన మాట్లాడుతూ మంగళవారం నుండి రైతు భరోసా, రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇంట్లో నిజమైన లబ్ధిదారులకు ఎంపిక పారదర్శకతను ప్రాధాన్యతనిస్తూ మంగళవారం నుండి గ్రామ సభలలో అధికారులు గుర్తిస్తారన్నారు. ప్రజలెవరు అపోహ పడొద్దన్నారు. బీఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మకూడదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ
# అధ్యక్ష పోటీలో మిడిదొడ్డి శ్యాంసుందర్



వనపర్తి, నేటిధాత్రి :
తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ నాయకులు శ్రీశైలం మల్లికార్జున నిత్య అన్నదాన సత్రం చైర్మన్ మిడిదొడ్డి శ్యాంసుందర్ పోటీలో ఉంటారని శ్రీశైలం మల్లికార్జున అన్నదాన సత్రం డైరెక్టర్ ఎస్ ఎల్ ఎన్ రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు . ఈ సందర్భంగా నేటి ధాత్రి దినపత్రిక విలేకరితెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్ష పోటీలో ఉన్న అభ్యర్థి మీడిదొడ్డి శ్యాంసుందర్ ను వివరాలు సేకరించగా మ్యానిఫెస్టో అంశాలు తెలిపారు . గతంలో ఆర్యవైశ్య మహాసభలు ఎన్నికలు జరిగేవి కావని ఏరియా వైజ్‌గా ఒకరికి ఇచ్చేవారని అలాంటి వ్యవస్థ లేకుండా రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అభ్యర్థులుగా పోటీ చేయడానికి వెయ్యి మంది లో సభ్యత్వం ఉన్నా వారు రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభలో ఓట్లు వేసి అధ్యక్షుని ఎన్నుకోవడానికి కృషి చేశానని శ్యాంసుందర్ చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్యులు రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులుగా విజయం సాధిస్తే హైదరాబాద్ ఉప్పల్లో ఐదు ఎకరాల స్థలంలో మహాసభ శాశ్వత భవన నిర్మాణం కొరకు కృషి చేస్తానని ప్రస్తుతం హైదరాబాద్ చింతల్ బస్తి లో ఉన్న మహాసభ భవనమును తెలంగాణ రాష్ట్రానికి 60 శాతం వచ్చే విధంగా దానికి ఖర్చును ఏపీ ఆర్యవైశ్య మహాసభ వారికి చెల్లించి భవనం స్వాధీనం చేసుకోవడానికి కృషి చేస్తానని చెప్పారు. ఈ అంశంపై ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్యులను ఒప్పించే బాధ్యత తీసుకుంటానని శ్యాంసుందర్ తెలిపారు .అదేవిధంగా హైదరాబాదులో ఆర్యవైశ్యులకు వృద్ధాశ్రమం పేద విద్యార్థులకు ఆర్యవైశ్య మహాసభ ద్వారా రాష్ట్రంలో నిరుపేద విద్యార్థులకు ఆర్యవైశ్యులకు వివాహాలు అఆర్థిక ఇబ్బందులు ఉన్నచో కుమారుడు తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ద్వారా ఉచిత వివాహాలు జరిపించుటకు కృషి చేస్తానని అదేవిధంగా ఆర్యవైశ్య మహాసభ భవనంలో ఆర్యవైశ్యులు వివాహాలు పెళ్లిచూపుల కొరకు ప్రత్యేక ఛాంబర్ కేటాయిస్తానని అందరూ ఆయన పేర్కొన్నారు తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభలో వెయ్యి మంది సభ్యత్వం ఉన్నవారు మరియు రాష్ట్ర ప్రపంచ ఇల్లాలు మండలాలు చంద్రకళ ఒక కుమారుడు ముగ్గురు కుమార్తెలు కృషి చేస్తానని హామీ ఇచ్చారు అదేవిధంగా శ్రీశైలంలో మన ఆర్యవైశ్యుల కొరకు ఆర్యవైశ్యుల సహకారంతో మల్లికార్జున నిత్య అన్నదాన సత్రం ఏర్పాటు చేశామని నిరంతరం రూములు అన్నదానం నిర్వహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు చిత్తూరు జిల్లా తిరుపతిలో ఆర్యవైశ్య నిత్య అన్నదాన సత్రం నిర్మాణంలో ఉన్నదని పూర్తి కావడానికి కృషి చేస్తున్నామని అందులో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్యులకు రూముల వసతి అన్నదానం లాకర్స్ వసతి రాయితీలతో ఏర్పాటు చేస్తున్నామని శ్యాంసుందర్ తెలిపారు తండ్రికి తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ప్రభుత్వంతో వివిధ జిల్లాల్లో నిరుపయోగంగా మండల అధ్యక్షుడుగా ఉన్న స్థలాల్లో ఫంక్షన్ హాల్స్ నిర్మించడానికి ప్రభుత్వ పెద్దలతో సంప్రదించి నిధులు రావడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## ఎమ్మెల్యే జీఎస్ఆర్‌ను
# కలిసిన వర్తక సంఘం నాయకులు

భూపాలపల్లి, నేటిధాత్రి :
వర్తక సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు అయితు రమేష్ , అధ్యక్షులు పుట్టపాక కిరణ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది అనంతరం కాలువ కప్పి ఘనంగా సన్మానించడం జరిగింది ఈ సందర్భంగా వర్తక సంఘం నాయకులు మాట్లాడడం వర్తక సంఘం ఆఫీస్ కొరకు భూమి అడగడం జరిగింది. దానికి సానుకూలంగా స్పందించారు. చేల్పూర్ గ్రామంలో వ్యాపారులకు ప్రజలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకు. బస్టాండ్ కావాలని అడగడం జరిగింది ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే జీఎస్సార్. ఈ కార్యక్రమంలో చెల్పూరు వర్తక సంఘం ప్రధాన కార్యదర్శి ఎన్.అశోక్ కోశాధికారి పి.రవీందర్ గౌరవ అధ్యక్షులు ముప్పిరోజు రమేష్, బొడిగె చంద్రమౌళి ఉపాధ్యక్షులు.ముదురుకోళ్ల. రమేష్ గడి రాజబాబు.పెండ్యాల రఘుపతి.దుంప నర్సయ్య.ముప్పిడోజు శ్రీనివాస్.గుగ్గిళ్ల మధుకర్. వర్కింగ్ ప్రెసిడెంట్స్. ముప్పిడోజు రాజు. ఆవుల శంకర్. అడ్డగుడి రాజేందర్. క్యాతరాజు సంతోష్ సంయుక్త కార్యదర్శి.పట్టెం భద్రయ్య. ప్రచార కార్యదర్శులు గిద్దమారి సుధాకర్. గడ్డం ఇజ్జిగిరి తదితరులు పాల్గొన్నారు.

## వీధి కుక్కల దాడిలో బాలుడికి తీవ్ర గాయాలు



ఓదెల (పెద్దపల్లి జిల్లా), నేటిధాత్రి :
ఓదెల మండలం గూడెం గ్రామంలో వీధి కుక్కల దాడి ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. గ్రామానికి చెందిన చిలుక అనూష- అశోక్ దంపతుల కుమారుడు రియాన్ష్ (4 సం ) ఇంటి ముందు ఆడుకుంటున్న సమయంలో వీధి కుక్కలు ఒక్కసారిగా బాలుడు పై దాడి చేయడం జరిగింది. ముఖంపై తీవ్ర గాయాలైన బాలుడు అపస్మారక స్థితికి వెళ్లడంతో హుటాహుటిన కరీంనగర్ లోని శివకృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌కు తరలించారు. బాలుడి ముఖంపై 32 కుట్లు పడ్డాయని , ప్రస్తుతం ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని చికిత్స చేసిన డాక్టర్ అశోక్ రెడ్డి తెలిపారు. ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన ఈ పేద దంపతులు బాలుడు చికిత్సకోసం ఇప్పటికి 1,50, 000 రూపాయలు ఖర్చు చేశారు. రెక్కాడితే తే గాని డొక్కాడని మమ్మల్ని ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుంటున్నారు. గ్రామంలో ఇంతకుముందు కూడా నలుగురు చిన్నారులు ఇలాగే వీధి కుక్కలు దాడిలో గాయపడ్డారని.. పలువురు అధికారులు నాయకులకు విన్నవించినా కూడా ఎవరూ పట్టించుకోవడం లేదని వీధి కుక్కల నిర్మూలనకు వెంటనే అధికారులు,నాయకులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## నూతన గ్రామ పంచాయతీ భవనం ప్రారంభోత్సవం



దేవరకద్ర, నేటిధాత్రి :
దేవరకద్ర నియోజకవర్గం మదనపురం మండలం ద్వారక నగర్ గ్రామంలో సోమవారం ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుత.. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందజేస్తామని, రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇళ్ల పథకం నిరంతర ప్రక్రియ అన్నారు. ఇందులో ఎవరూ ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ నెల 21 నుంచి 24 వరకు నిర్వహించే గ్రామసభలలో ఇందిరమ్మ ఇండ్లకు, రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను అతలాకుతలం చేసిన..ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందని తెలిపారు. అందులో భాగంగా ఈనెల 26 రిపబ్లిక్ డే నుండి రూ. 12 వేలు రైతు భరోసా వేస్తామని తెలియజేశారు. అదేవిధంగా భూమిలేని పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కిందరూ. 12 వేలు అందజేస్తామన్నారు.

## ప్రైవేట్ ఆస్పత్రులు ఆరోగ్యశ్రీ సేవలు పునః ప్రారంభించాలి

– బ్రాహ్మణపెల్లి యుగంధర్



కరీంనగర్, నేటిధాత్రి :
కరీంనగర్ లో ప్రైవేట్ ఆస్పత్రులు ఆరోగ్యశ్రీ సేవలు నిలిపి వేశారని దీంతో చాలామంది రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే వాటిని పున ప్రారంభించాలని యుగంధర్ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ సేవలు గత పది రోజులుగా నెట్ వర్క్ ఆసుపత్రులన్నీ డయాలసిస్ లాంటి అత్యవసర సేవలు మినహా మిగిలిన అన్ని రకాల సేవలు నిలిపివేసి ఆరోగ్యశ్రీ కౌంటర్లను యజమాన్యాలు మూసివేశాయని దీంతో పేద రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని యుగంధర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆరోగ్యశ్రీ కార్డు తీసుకుని ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్తే చికిత్స చేస్తారని ఆశతో వెళ్లిన ప్రజలకు నిరాశలు ఎదురవుతున్నాయని గత బిఆర్ఎస్ హాయంలో బిల్లులు పెండింగ్లో ఉంచడం వల్ల ఈదుస్థితి దాపురించిందని ఆరోపించారు. పెండింగ్ బిల్లులన్నింటిని చెల్లిస్తే తప్ప తిరిగి ఆరోగ్యశ్రీ సేవలను పునరుద్ధరించలేమంటూ ఆసుపత్రి యజమాన్యాలు తేల్చి చెప్పడంతో పేద, మధ్యతరగతి ప్రజలు ఆసుపత్రులకు వెళ్లి తమకు వైద్యం అందించాలంటూ ప్రాధేయపడుతున్నారని ముఖ్యంగా కార్డియాలజీ, న్యూరో,ఆర్థో, యూరాలజీ, నెఫ్రాలజీ వంటి అత్యవసర సేవలు కావలసిన పేషెంట్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.
సుదూర ప్రాంతాల నుండి వైద్యం కోసం వస్తున్నారని ఆరోగ్యశ్రీ నిలిపివేసారు అనడంతో నిరాశతో వెనుదిరాగాల్సిన పరిస్థితి నెలకొందని అన్నారు. కరీంనగర్లో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి, చల్మెడ, ప్రతిమ కళాశాలలో మాత్రమే ఆరోగ్యశ్రీ సేవలు కొనసాగుతున్నాయని ప్రభుత్వ ఆసుపత్రిలో సౌకర్యాలు లేక అన్ని రకాల పరీక్షలు మందులు అందుబాటు లేకపోవడంతో పేద ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ప్రభుత్వం వెంటనే ఆరోగ్యశ్రీ సేవలను పునరుద్ధరించి పేద ప్రజల ప్రాణాలను కాపాడాలని, ఆసుపత్రి యజమాన్యాలతో రాష్ట్ర ప్రభుత్వం, వైద్య శాఖ వెంటనే చర్చలు జరిపి త్వరగా ఆరోగ్యశ్రీ అమలయేటట్లు చర్యలు తీసుకోవాలని యుగంధర్ ప్రభుత్వాన్ని కోరారు.

## వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారిని సస్పెండ్ చేయాలి

ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం డిమాండ్




వనపర్తి, నేటిధాత్రి :
నాగర్ కర్నూలు జిల్లా కొండనాగులలో 2016లో వెనుకబడిన తరగతుల హాస్టల్ లో వార్డెన్.గా ఉన్నప్పుడు హాస్టల్ విద్యార్థులకు అన్యాయం చేశారని అప్పట్లో ఏసిబి అధికారులు కేసు నమోదు చేశారని ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంగం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు అధ్యక్షులు పవన్ కుమార్ మాట్లాడుతూ విలేకరులతో మాట్లాడుతూ అన్నారు హాస్టల్ వార్డెన్‌గా సుబ్బారెడ్డి కొండనాగులలో ఉన్నపుడు 2016 సంవత్సరంలో ఉద్యోగంలో ఉన్నప్పుడు అక్కడ ఈ ఏసిబి కేసు పెండింగ్‌లో ఉండగా ఆయన ఉన్నత అధికారులను మభ్యపెట్టి ఈ అవినీతి అధికారి వనపర్తి జిల్లాకు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారిగా బదిలీ ద్వారా నియామకమై ఇంచార్జిగా వనపర్తి జిల్లాలో 15 హాస్టళ్లకు మరియు ట్రైబల్ వెల్ఫేర్ ఇంచార్జ్ జిల్లా అధికారిగా 5 ఎస్టి హాస్టల్స్‌కి ఉన్నారని ఈ అవినీతి అధికారి విద్యార్థులకు న్యాయం చేస్తారా అని విమర్శించారు. జరిగింది. బీరం సుబ్బారెడ్డి కొండనాగుల హాస్టల్ నాగర్ కర్నూల్ జిల్లా నందు హాస్టల్ విద్యార్థులకు అన్యాయం చేసిన విషయాలు ఏమిటంటే విద్యార్థులకు రావాల్సిన కాస్మోటిక్ బిల్లులు, నోట్ బుక్స్, యూనిఫామ్స్, ఫుడ్ ప్రొవియన్ కిరాణంలాంటివి ఇవ్వకుండా మోసం చేసి అధికారులకు దొరికిపోయాడు. ఈయనపై ఉన్న మరో ఆరోపణ సంక్షేమ కమిషనర్ తెలంగాణ హైదరాబాద్ ఫిర్యాదు ప్రకారంగా సుబ్బారెడ్డితో పాటు నలుగురికి విచారణ మెమోలు ఇచ్చారని.అన్నారు. ఈ సుబ్బారెడ్డి ఎంతమందిని ఔట్ సోర్సింగ్ ఉద్యోగం లో నియమించినారు ఔట్ .సోర్సింగ్ ఉద్యోగుల కోసం ఏమైనా పేపర్ నోటిఫికేషన్ ఇచ్చినారా ఎన్ని అప్లికేషన్లు వచ్చినాయి ఏ ప్రాతిపదికన ఔట్సోర్సింగ్ ఎంప్లాయిమెంట్ సెలెక్ట్ చేశారు. ఔట్సోర్సింగ్ వారి నుండి లంచం తీసుకున్నారని ఆరోపణలు వస్తున్నాయి . దీనిపై పూర్తిస్థాయి విచారణ చేయాలని ప్రభుత్వంన్ని డిమాండ్ చేశారు. పూర్తిస్థాయి విచారణ చేసి తక్షణమే సుబ్బారెడ్డిని ప్రభుత్వానికి సరెండర్ చేసి చర్యలు తీసుకోవాలని మా విద్యార్థి సంఘం తరపున డిమాండ్ చేశారు వర్కర్లను వెంటనే హాస్టళ్లకు పంపించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం తరపున డిమాండ్ చేస్తున్నాం. ప్రభుత్వం తరపున ఒక వాహనం ఏర్పాటు చేయడం జరిగింది.ఎందుకంటే బీసీ హాస్టల్స్ మానిటరింగ్ చేయడానికి, విద్యార్థినీ విద్యార్థులకు బాగోగులు చూడడానికి ప్రభుత్వ వాహనం కేటాయిస్తే జిల్లా అధికారి తన సొంత పనుల కోసం వాహనం ఉపయోగించుకుంటూ, పనిచేసే వర్కర్లను డ్రైవర్లుగా పెట్టుకుంటూ ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేస్తున్నందుకు అతని పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తయానా, ప్రవీణ్, రాజు,గణేష్, రాజశేఖర్, రాఘవేందర్ పాల్గొన్నారు.

## ఏఐడిఆర్ఎం జాతీయ సమితి
# సభ్యురాలుగా ఎన్నికైన లావణ్య



భూపాలపల్లి, నేటిధాత్రి :
జిల్లా కేంద్రంలోని రవి నారాయణ రెడ్డి భవన్ లో జాతీయ సమితి సభ్యురాలుగా ఎన్నికైన పొనగంటి లావణ్య ని డిహెచ్పిఎస్ జిల్లా సమితి నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పొన్నగంటి లావణ్య మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న దళిత వ్యతిరేక విధానాలపై పోరాడుతామని, దేశంలో దళితులపై అనేక దాడులు జరుగుతున్న కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని, కేంద్రం రాజ్యాంగ వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని, రాజ్యాంగం హక్కులను పరిరక్షించుకోవడానికి కృషి చేస్తామని, రాష్ట్రంలో ప్రభుత్వ భూములలో గుడిసెలు వేసుకొని నివసిస్తున్న పేద ప్రజలు అందరికీ ప్రభుత్వం వెంటనే పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు, రాష్ట్ర ప్రభుత్వం అంబేద్కర్ అభయ హస్తం దళిత బంధు ఇప్పటివరకు కూడా ఒక్కరికి కూడా ఇవ్వకుండా కాలయాపన చేస్తుందని, ఎన్నికలలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని,అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షాను కేంద్రమంత్రి పదవి నుండి వెంటనే తన పదవి నుండి భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.. లేనిపక్షంలో దేశవ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్ కుమార్ డి హెచ్ పి ఎస్ జిల్లా నాయకులు.. రాసపల్లి భద్రయ్య, నేరెళ్ల జోసెఫ్, దొంతు రవీందర్, పెద్దమాముల సంధ్య, చిట్యాల పద్మ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి కుంగ్ ఫు, కరాటే పోటీల పోస్టర్ ఆవిష్కరణ



సిరిసిల్ల, (నేటిధాత్రి) :
రాష్ట్ర స్థాయి కుంగ్ ఫు,కరాటే పోటీల పోస్టర్ ను హైదరాబాద్ లో శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ నందు బలగం సినిమా డైరెక్టర్ వేణు ఎల్దండి,స్పార్క్ కుంగ్ ఫు అకాడమీ మాస్టర్ వోడ్నాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్పార్క్ కుంగ్ ఫు అకాడమీ మాస్టర్ వోడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ మొదటి రాష్ట్ర స్థాయి కుంగ్ ఫు, కరాటే పోటీలను రాజన్న సిరిసిల్లలో ఫిబ్రవరి 16 ఆదివారం రోజున నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం వెంకంపేట లోని సాయికృష్ణ ఫంక్షన్ హాల్ నందు ఉదయం 9 గంటలకు ప్రారంభమౌతాయని తెలిపారు. ఈ పోటీలకు ముఖ్య అతిథిగా బలగం సినిమా డైరెక్టర్ ఎల్దండి వేణు హాజరు అవుతారని తెలిపారు. నిర్వహకులుగా వోడ్నాల శ్రీనివాస్ వ్యవహరిస్తారని అన్నారు. రాష్ట్ర స్థాయి కుంగ్ ఫు, కరాటే పోటీలకు వివిధ జిల్లాల నుండి 1000 మంది విద్యార్థిని విద్యార్థులు 50 మంది మాస్టర్లు పాల్గొంటారని ఇట్టి పోటీలను విజయవంతం చేయాలని ఉమ్మడి జిల్లా మాస్టర్ లను కోరారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో మాస్టర్ వోడ్నాల శ్రీనివాస్, మాస్టర్ అన్నపూర్ణ, మాస్టర్ ప్రవళిక, మాస పాల్గొన్నారు.

నేటిధాత్రి
వరంగల్ హన్మకొండ
21-01-2025 మంగళవారం



# వ్యవసాయశాఖ మంత్రిని కలిసిన ఎమ్మెల్యే దొంతి

**నర్సంపేట, నేటిధాత్రి :**
హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. నర్సంపేట నియోజకవర్గం పరిధిలోని అభివృద్ధి పట్ల మంత్రితో చర్చించిన ఎమ్మెల్యే వివిధ అంశాలకు సంబంధించిన విషయాలపై మంత్రి తుమ్మల దృష్టికి తీసుకువెళ్ళారు. నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధి కోసం అన్ని విధాల ప్రభుత్వం ద్వారా సహకారం అందిస్తామని మంత్రి హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే



దొంతి మాధవరెడ్డి తెలిపారు.

# ఆరోగ్యశ్రీ నిధులను విడుదల చేయాలి

## తెలంగాణ నెట్వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్ డిమాండ్



**వరంగల్, నేటిధాత్రి :**
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పేరుకుపోయిన ఆరోగ్యశ్రీ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ, తెలంగాణ నెట్వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వరంగల్ ఐఎంఎ హాల్ లో విలేకరుల సమావేశాన్ని వైద్యులు నిర్వహించారు. ప్రభుత్వం నుండి క్లెయిమ్‌లు రానందున అన్ని ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆసుపత్రులు తేదీ 10.1.2025 నుండి ఆరోగ్యశ్రీ రోగులకు చికిత్సను నిలిపివేసాయి అని తెలిపారు. సేవలను నిలిపివేయడానికి కారణాలు తెలుపుతూ ఆసుపత్రులు వారి కన్సల్టేషన్ మొత్తాలను మరియు జీతాలను చెల్లించలేనందున కన్సల్టెంట్‌లు పని చేయడానికి ఇష్టపడరు అని, గత ఆరు నెలలుగా ఆసుపత్రులు తమ మొత్తాన్ని చెల్లించలేక పోయినందున సరఫరాదారులు తమ సరఫరాలను నిలిపివేశారు అని, ఈ ప్రాతినిధ్యంలో మా ప్రతిపాదనలను ఆరోగ్య మంత్రికి, ఆరోగ్యశ్రీ సీఈవోకు కూడా ఫిర్యాదు చేశాం అని వైద్యులు తెలిపారు. వారి నాలుగు ప్రధానమైన డిమాండ్లను ప్రభుత్వానికి తెలియజేశామని వైద్యులు అన్నారు. ఈకార్యక్రమంలో తెలంగాణ నెట్వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రాకేష్, డాక్టర్ విజయచందర్ రెడ్డి, డాక్టర్ నాగార్జున రెడ్డి, డాక్టర్ రమేష్, డాక్టర్ సుదీర్ కుమార్, డాక్టర్ సమర్థ రెడ్డి, డాక్టర్ మహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# నోటీసుల గడువు తీరితేనే టౌన్ ప్లానింగ్ యాక్షన్

## నోటీసులు ఇచ్చిన అగని నిర్మాణాలు..

**నర్సంపేట, నేటిధాత్రి :**
నర్సంపేట పట్టణంలో టౌన్ ప్లానింగ్ కు విరుద్ధంగా నిర్మిస్తున్న భవనాల కట్టడాల పట్ల మేము ఇచ్చిన నోటీసుల గడువు తీరిన తర్వాత అక్రమ కట్టడాల పై కొరడాఝులిపిస్తామని టౌన్ ప్లానింగ్ అధికారులు తెలుపుతున్నారు. నర్సంపేట పట్టణంలోని నెక్కొండ రోడ్డు గ్రీన్ ల్యాండ్ పార్క్ వెనక నిర్మిస్తున్న భవన నిర్మాణం పనులు మున్సిపాలిటీ నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్నాయని తెలుసుకున్న మున్సిపల్ అధికారులు సంబంధిత భవన నిర్మాణ యజమానికి నోటీసులు ఇచ్చారు.
ఈ నేపథ్యంలో వారు నిర్మిస్తున్న భవనంలో ఏమైనా లోపాలు ఉంటే సరిదిద్దుకోవాల్సి ఉండగా నర్సంపేట టౌన్ ప్లానింగ్ అధికారులు ఇచ్చిన డిమాండ్ నోటీసులను తుంగలో తొక్కి నిర్మాణ పనులు మాత్రం. యేదెచ్చగా కొనసాగిస్తున్నారని పట్టణ ప్రజలు,ప్రజా సంఘాలు ఆరోపిస్తున్నాను. అయినప్పటికీ నిబంధనల ప్రకారం కాకుండా విరుద్ధంగా పనులు చేపడుతున్న యాజమాన్యంపై చర్యలు తీసుకోకుండా టౌన్ ప్లానింగ్ అధికారులు మేము ఇచ్చిన నోటీసు గడువు ముగిసిన తర్వాతనే చర్యలు తీసుకుంటామనడంలో



ఆంతర్యం ఏమిటని ప్రజా సంఘాలు,పట్టణ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ నర్సంపేట మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ అధికారులు ఇచ్చిన నోటీసులకు మరో నాలుగు రోజులు మాత్రమే గడువు ఉండడంతో నిర్మాణాల పట్ల ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే.

# యూటర్న్‌ను 30 ఫీట్లకు పెంచాలి

## మున్సిపల్ కమిషనర్ కువినతిపత్రం అందజేసిన బీజేపీ నాయకులు

**పరకాల, నేటిధాత్రి :**
వెల్లంపల్లి రోడ్డు దామెర చెరువువద్ద యూ టర్న్ చిన్నగా ఉన్నందున తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ఆ యుటర్న్ ను 30 ఫీట్లుకు పెంచాలని బిజెపి పరకాల పట్టణ అధ్యక్షులు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో పరకాల మున్సిపల్ కమిషనర్ సుష్మకి బీజేపీ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భం





గా పరకాల కౌన్సిలర్ జయంత్ లాల్,పరకాల పట్టణ అధ్యక్షులు గాజుల నిరంజన్ మాట్లాడుతూ దామెర చెరువు క్రాస్ వద్ద ఉన్న యూటర్న్ 15 ఫీట్లకు మాత్రమే వుందని అక్కడ తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని యూటర్న్ చేసే క్రమంలో ప్యాసింజర్ ఆటోలు,గూడ్స్ ఆటోలు, కార్లు, ట్రాక్టర్,పెద్ద వెహికల్స్ లకు యూటర్న్ తీసుకునే క్రమంలో రోడ్డు వెడల్పు తక్కువగా ఉండి టర్న్ చేసే క్రమంలో ఇబ్బందికార పరిస్థితి ఏర్పడుతుందని దీంతో వెనుక వైపు నుంచి వచ్చే వాహనాలు ఒకరికొకరు ఢీకొని ప్రమాదాలు జరిగిన సంఘటనలు అనేకం ఉన్నాయని కావున మీరు తక్షణమే పై విషయం పై స్పందించి డివైడర్ను 30 ఫీట్లకు వెడల్పు చేసి ప్రజలకు మరియు వాహనదారులకు సహకరించగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓ బి సి జిల్లా అధ్యక్షులు పరకాల కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణచారి,మార్తా బిక్షపతి,సంఘ పురుషోత్తం, పాలకుర్తి తిరుపతి,వెనిశెట్టి శారద,దామ సతీష్, వీర్ల సమ్మయ్య,మెంతుల సురేష్, ముత్యాల దేవేందర్,గాజుల రంజిత్,ఆకుల శ్రీధర్,సంఘ నరేష్, కానుగుల గోపీనాథ్, ఆర్పీ సంగీత,కంటాత్మకూర్ మాజీ సర్పంచ్ శివకుమార్ సుంకరిసత్యనారాయణ, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఐలోని మల్లన్నను దర్శించుకున్న మాజీ డిప్యూటీ సీఎం

**నేటిధాత్రి ఐనవోలు/హన్మకొండ :**
మాజీ ఉప ముఖ్యమంత్రి ప్రస్తుత స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి దంపతులు సోమవారం ఐలోని మల్లిఖార్జున స్వామిని దర్శించుకున్నారు. కడియం దంపతులు కడియం శ్రీహరి వినయ రాణిల వివాహ వార్షికోత్సవ సందర్భంగా ఐనవోలులోని శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మల్లన్న సన్నిధిలో కడియం దంపతులను స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అధికార ప్రతినిధి ఎడ్ల వెంకటయ్య కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో



యాదవ సంఘం అధ్యక్షులు చల్ల రాజు కాంగ్రెస్ నాయకులు టేకుమట్ల ఐలయ్య నాగరాజు ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వజ్రం 2244 ప్రదర్శన క్షేత్రాన్ని పరిశీలించిన నాగుర్ల

- తెగుళ్లను తట్టుకునే రకాలను ఎంచుకోండి.
- తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విముక్తి కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు.



**హనుమకొండ జిల్లా నేటిధాత్రి :**
మారుతున్న కాలానికి అనుకూలంగా మిర్చి కొత్త వంగడాలను ఎంచుకోవాలని తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు అన్నారు. కొత్త సాంకేతికతతో తయారయ్యేటు వంటి విమల్ సీడ్స్ వారి వజ్రం 2244 అనే వంగడం పరకాలలోని మణికంఠ ట్రేడర్స్ శ్రీరాం రవీందర్ ద్వారా విక్రయించి గోరుకొత్తపల్లి మండలం జగ్గయ్యపేట గ్రామానికి చెందిన తనుగుల రమేష్ అనే రైతు పెట్టడం జరిగిందని అన్నారు. ఈ మిర్చి పంట బాగా పూత, ఖాతా, కాసిందని అన్నారు. ప్రస్తుతం మిర్చి పంటలో వచ్చేటువంటి తెగుళ్లను తట్టుకొని పెద్ద మొత్తంలో అధిక మిరపకాయలు పడ్డాయని,అధిక దిగుబడి సాధించవచ్చని,రైతుకు అధిక దిగుబడి వస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.రైతులు నాణ్యమైన వంగడాలు వాడినట్లయితే అధిక దిగుబడి సాధించవచ్చని అన్నారు. ఖాతా బాగా కాసిందని కింది నుండి పై దాకా ఒకే విధంగా బాగా కాపు కాసి చెట్టు వంగిపోయింది అని అన్నారు. చుట్టుప్రక్కల 25 గ్రామాల నుండి వచ్చినటువంటి సుమారు 400 మంది రైతులు వ్యవసాయ ప్రదర్శన క్షేత్రాన్ని సందర్శించి,తమ యొక్క ఆనందాన్ని వ్యక్తం చేశారు. పంటలకు సంబంధించినటువంటి వివిధ వివరాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో విమల్ సీడ్స్ మేనేజర్ అమ్మి రెడ్డి రాజు, విమల్ సీడ్స్ డిస్ట్రిబ్యూటర్ మరియు మణికంఠ ట్రేడర్స్ శ్రీ రాం రవీందర్,విమల్ సీడ్స్ ఎండిఓ లు కొడారి రాజు,నాగుర్ల విక్రమ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీనారాయణకు రోటరీ క్లబ్ ఒకేషనల్ ఎక్సలెన్సీ అవార్డు ప్రధానం

**వరంగల్/ గీసుకొండ, నేటిధాత్రి :**
గీసుకొండ మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ స్టేట్ బ్యాంక్ మేనేజర్ పెగళ్ళపాటి లక్ష్మీనారాయణ గత కొన్నేళ్లుగా తన పుట్టినఊరి అభివృద్ధి కోసం, సమాజంలో పేదరికంతో బాధపడుతున్న అభాగ్యులను ఆదుకుంటూ గీసుకొండ గ్రామ శ్రీమంతుడుగా ప్రసిద్ధి గాంచారు. లక్ష్మీనారాయణ చేస్తున్న సేవాకార్యక్రమాలను గుర్తించిన రోటరీ క్లబ్ ఆఫ్ వరంగల్ వారు, అతనికి ఒకేషనల్ ఎక్సలెన్సీ అవార్డుకు ఎంపిక చేసి, రోటరీ క్లబ్ వారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సన్మాన సభలో ఘనంగా సత్కరించారు. రోటరీ క్లబ్ ఆఫ్ వరంగల్ అధ్యక్షుడు కురువెళ్ల రాజగోపాల్ రావు అధ్యక్షతన ఏర్పాటైన ఈసమావేశంలో వంగాల రమేష్, డాక్టర్ సి. శరత్ బాబు ముఖ్య అతిథులుగా హాజరై అవార్డు అందజేశారు.



వీరితోపాటు ఈకార్యక్రమంలో రోటరీ క్లబ్ బాధ్యులు మామిడాల సుధాకర్,తోట వైద్యనాధ్,అనంతుల కుమార స్వామి,గుమడవెల్లి సురేష్, రామగిరి రవిందర్, గీసుకొండ హైస్కూల్ ఉపాధ్యాయులు విటోభా, కర్ణకంటి రాంమూర్తి, గీసుకొండ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.
ఈసందర్భంగా అవార్డు గ్రహీత పెగళ్ళపాటి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ మానవ సేవయే మాధవ సేవ అనే సంకల్పంతో తాను సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నాననీ, నేడు రోటరీ క్లబ్ వారి ఒకేషనల్ ఎక్సలెన్సీ అవార్డు తో తనపై బాధ్యత పెరిగిందని భావిస్తున్నానీ, ముమ్ముందు మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానని, తనకు అవార్డు అందజేసిన వరంగల్ రోటరీ క్లబ్ వారికి ధన్యవాదాలు తెలిపారు.

# గుడుంబా స్థావరాలపై పోలీసుల, ఎక్సైజ్ శాఖ అధికారుల దాడులు

- గుడుంబా తయారుచేసిన, విక్రయించిన వారిపై పీడి యాక్టు నమోదు చేస్తాం
- ఇన్ఫో సిమెంట్ టాస్ఫోర్స్ సిఐ నాగయ్య.

**నల్లబెల్లి, నేటిధాత్రి :**
ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా గుడుంబా తయారు చేస్తే కఠిన చర్యలు తప్పవని ఎక్సైజ్ ట్రాన్స్పోర్ట్ ఇన్ఫోసిమెంట్ సిఐ నాగయ్య అన్నారు సోమవారం మండలంలోని నందిగామ, గ్రామాలలో విశ్వసనీయ సమాచార మేరకు గుడుంబా స్థావరంలపై నల్లబెల్లి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి పలువురుపై కేసు నమోదు చేశారు 1300 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేయగా, 20 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేయడం జరిగిందని అలాగే తయారుచేసిన విక్రయించిన సంబంధిత నిందితులపై



పీడీ యాక్ట్ నమోదు చేశామని ఆయన అన్నారు. ఈ దాడులలో నర్సంపేట ఎక్సైజ్ సీఐ నరేష్ రెడ్డి, స్టార్ స్పోర్ట్స్ ఎస్ఐ రమాదేవి, ఎన్ఫోర్మెంట్ ఎస్ఐ శిరీష, స్థానిక ఎస్సై వి .గోవర్ధన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వినూత్న ఆలోచనలో ఇటికాలపల్లి యువత






**నర్సంపేట, నేటిధాత్రి :**
రాబోయే గ్రామీణ స్థాయి స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో నర్సంపేట మండలంలోని ఇటికాలపల్లి యువత సోషల్ మీడియాలో వినూత్న ఆలోచనకు తెర తీసింది. తమ గ్రామ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన వారే రాబోయే ఎన్నికల్లో సర్పంచ్ గా పోటీ చేయాలని, వారికి పూర్తి మద్దతు ఉంటుందని గ్రామ వాట్సాప్ గ్రూపుల్లో చర్చ జరుగుతోంది. గ్రామ అభివృద్ధికి సంబంధించిన తాజా ప్రతిపాదనలో యువతకు కీలక పాత్ర ఇచ్చేందుకు సర్పంచ్ పదవిలో ఉన్న నేతలు కొత్త విధానాన్ని ప్రకటించారు. గ్రామ సమస్యలను పరిష్కరించేందుకు సోషల్ మీడియా, ముఖ్యంగా వాట్సాప్ వేదికగా వినూత్న ఆలోచనలు పంచుకోవాలని యువతను ప్రోత్సహిస్తున్నారు. ఈ మేరకు, సర్పంచ్ పదవిలో ఉన్న వారు, గ్రామ సమస్యలను పరిష్కరించడంలో పాల్గొన్న, వాట్సాప్ ద్వారా యువతా సూచనలను, ఆలోచనలను అమలు చేసిన వారికి సర్పంచ్ పదవి కట్టబెట్టే ప్రతిపాదనను ముందుకు తీసుకురావాలని నిర్ణయించారు. ఈ కొత్త ఆలోచన ద్వారా గ్రామ అభివృద్ధికి యువత అనుసరించే సృజనాత్మక మార్గాలను మరింత మెరుగు పరచేందుకు ఆవకశం కల్పించాలని ఆశిస్తున్నారు.

# కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ద్వారానే పేద ప్రజలకు న్యాయం

## కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్

**పరకాల, నేటిధాత్రి :**
పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జనవరి 26 నుండి అర్హులందరికీ మరో నాలుగు పథకాలు ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ భరోసా,రైతు భరోసా,తెల్ల రేషన్ కార్డుల పంపిణీ జరుగుతుందని తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని వార్డులు 5,6,7,8, 18,19,20 వార్డుల





సభ కొత్తమున్సిపల్ కార్యాలయంలో,3,4,15,16, 17,22 వార్డులకు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, 1,2 12,13,14 వార్డులకు సి.ఎస్.ఐ పాఠశాలలో, 9,10,11, 21 వార్డులకు మాదారంలోని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహిస్తారని తెలిపారు.
గ్రామ సభలను లబ్ధిదారులందరూ వినియోగించుకోవాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా చూడాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో కుంకుమేశ్వర్ టెంపుల్ చైర్మన్ కొలుగూరి రాజేశ్వరరావు,సమన్వయ కమిటీ సభ్యులు ఎక్స్ ఎంపీపీ రామ్మూర్తి, చిన్నల గోనాథ్,బొచ్చు చందర్, కౌన్సిలర్స్ పంజిగిరి జయమ్మ,పసుల రమేష్,రఘుపతి గౌడ్, అనిల్, సదానందంగౌడ్,మెరుగు శ్రీశైలం, ఎర్రబెల్లి భాస్కర్ రెడ్డి,చందుపట్ల రాఘవరెడ్డి, దుబాస్ వెంకటస్వామి,పోరండ్ల వేణు,ఒం టేరు శ్రావణ్,బొమ్మకంటి చంద్రమౌళి,గడ్డం శివ,ఎండి బాబా,ఏకు బొబ్బిలి,బోచ్చు రవికుమార్,సుదమల్ల కిషోర్ కుమార్, జితేందర్,మంద సురేష్,మొగిలి,వోటం చందు తదితరులు పాల్గొన్నారు.

# పథకాలను ప్రజలకు అందేలా చూడాలి

## మున్సిపల్ చైర్ పర్సన్



**పరకాల, నేటిధాత్రి :**
తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాలను ప్రజలకు అందేలా చూడాలని పరకాల మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 21 జనవరి నుండి 24జనవరి వరకు నాలుగు రోజులు పరకాల మున్సిపల్ పరిధిలోని 22 వార్డులకు 4 చోట్ల ప్రజా పాలన గ్రామసభలు ఉన్నాయన్నారు. గ్రామ సభలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులలో ఇదివరకు లిస్టులో పేర్లు లేనట్లయితే ఈ గ్రామ సభలో అర్హులైన వారు అందరూ మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని కోరారు. నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొని పథకాలను ప్రజలకు అందేలా చూడాలని, ప్రభుత్వం ఇచ్చిన ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

# శాలివాహన పవర్ ప్లాంట్ గేట్ ముందు రిలే నిరాహార దీక్ష

**మంచిర్యాల, నేటిదాత్రి :**
మంచిర్యాల శాలివాహన పవర్ ప్లాంట్ మూసివేసి గత 26 నెలలు గడుస్తున్న యాజమాన్యం కార్మికుల రావాల్సిన బెనిఫిట్స్ చెల్లించకపోవడంతో శాలివాహన పవర్ ప్లాంట్ స్టాఫ్ అండ్ వర్కర్స్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఈరోజు రిలే నిరాహార దీక్షలు చేయడానికి పూనుకోవడం జరిగింది. కార్మికులకు రావలసిన బెనిఫిట్స్ చెల్లించే వరకు కంపెనీకి సంబంధించిన భూములను ఎవరు కొనవద్దని రియల్ ఎస్టేట్ వ్యాపారులను కోరుచున్నాము. అదేవిధంగా శాలివాహన పవర్ ప్లాంట్ యజమాని మల్కా కొమురయ్య స్పందించి ఈనెల చివరి వరకు కార్మికులకు రావాల్సిన బెనిఫిట్స్ చెల్లించాలి. లేని పక్షంలో కంపెనీకి సంబంధించిన భూములలో గుడిసెలు వేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేస్తున్నాము.. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం అధ్యక్షులు కుంటాల శంకర్, ప్రధాన కార్యదర్శి నిమ్మరాజుల సత్యం, ఉపాధ్యక్షులు సగ్గుర్తి ఆనందరావు, కోశాధికారి పెంట సత్యం,వూడెం రవిశంకర్, ఆసరి రాజయ్య, సిరిపురం తిరుపతి, కాయితి బుచ్చయ్య, మానెం శ్రీశైలం, అరికిల్ల శ్రీనివాస్, మైదం సత్యనారాయణ,గెల్లు ఎల్లయ్య, మరియు కార్మికులు పాల్గొన్నారు.

# సాగు చేసే భూమికే రైతు భరోసా..!

## జిల్లా వ్యవసాయ అధికారి కే అనురాధ



**నల్లబెల్లి, నేటిధాత్రి :** సాగు చేసే భూమికే రైతు భరోసా అందివ్వడం జరుగుతుందని జిల్లా వ్యవసాయ అధికారి కే అనురాధ పేర్కొన్నారు సోమవారం మండలంలోని దస్తగిరి పల్లె, రుద్రగూ డెం గ్రామంలో పలు భూములను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు అనంతరం ఆమె మాట్లాడుతూ వ్యవసాయ సాగు చేసే భూములకే రైతు భరోసా ఇవ్వడం జరు గుతుందని ఎలాంటి వ్యాపార లావాదేవీలు చేసే గోదాములకు కానీ, ఇటుక బటీలకు గాని, ఇండ్లకు రైతు భరోసా వర్తించదని ఆమె పలువురి రైతులకు సూచించారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రజిత, విస్తరణ అధికారులు శివకుమార్, విశ్వభాను, రెవిన్యూ అధికారులు, పంచాయతి కార్యదర్శులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఔదార్యం.. 8 కుర్చీలు అందజేత

## పాఠశాలకు పూర్వ విద్యార్థుల చేయూత

**శాయంపేట, నేటిధాత్రి :**
శాయంపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 1973-74 సంవత్సరంలో 10వ తరగతి పూర్తిచేసి స్వర్ణోత్సవ వార్షికోత్సవం పూర్తైన సందర్భంగా ఆ బ్యాచ్ విద్యార్థులు పాఠశాలకు 8 %ూ%-మాదిరి కుర్చీలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు వనం వెంకటేశ్వరరావు బహుకరిం చారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల తరఫున యెంగల బిక్షపతి, వ్యాయామ సంచాలకుడిగా పదవీ విరమణ చేసిన బొల్లోజు కృష్ణమూర్తి,పాఠశాల బోధనా, బోధనేతర సిబ్బంది పాల్గొన్నా రు. పాఠశాల ప్రధానోపాధ్యా యులు పూర్వ



విద్యార్థులను ఉద్దేశించి తాము చదివిన పాఠశాలను గుర్తుంచుకొని మౌళిక వసతుల అవసరాలను గుర్తించి సాయం చేయడం చాలా గొప్ప విషయం అని అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయులు, సిబ్బంది ,పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆలేరులో జరిగే యువజన సంఘాల ఐక్యత

# సభను జయప్రదం చేయండి

**గుండాల(భద్రాద్రికొత్తగూడెం జిల్లా), నేటిధాత్రి :**
ప్రగతిశీల యువజన సంఘం (పి వై ఎల్) రెండు సంఘాలు ఈనెల 22వ తేదీన యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో వీలీనమవుతున్నాయని ఈ సభకు యువకులు అధిక సంఖ్యలో హాజరై ఈ ఐక్యత సభను జయప్రదం చేయాలని ప్రగతి శీల యువజన సంఘం (పి వై ఎల్) రాష్ట్ర అధ్యక్షులు మోకాళ్ళ రమేష్, జిల్లా ప్రధానకార్యదర్శి పర్శిక రవి పిలుపునిచ్చారు.





సోమవారం గుండాల మండల కేంద్రంలో జరిగిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ సమావేశంలో విరు మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ మూడవసారి అధికారంలోకి వచ్చిన తరువాత దేశంలో ఫాసిజం పేరుతో దళితులు, మైనార్టీలు, క్రిస్టియన్స్, ఆదివాసీలపైన దాడులు ఎక్కువయ్యాయని, ముఖ్యంగా మధ్య భారతంలో ఆదివాసీలను అడవుల నుండి వెళ్లగొట్టి , ఆదివాసీల కాళ్ళ కింద ఉన్న, ఖనిజాలను,అడవులను కార్పొరేట్ కంపెనీలకు అప్పజెప్పి ప్రయత్నం చేస్తున్నారని, వీటిని ఎదిరించిన ఆదివాసీలను అనేకమందిని ఎన్కౌంటర్ పేరుతో హత్యగావించారని ఆరోపించారు. నిరుద్యోగులకు ప్రతి సంవత్సరంరెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని ఎన్నికల ముందు ప్రధానినరేంద్ర మోడీ వాగ్దానం చేశారు. ఈ వాగ్దానాన్ని అమలు చేయకపోగా అనేక ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేసి ఈ ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులను బజార్ కి ఇడ్చారని అన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆరు గ్యారంటీల పేరుతో అధికారంలోకి వచ్చి వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. వెంటనే అన్ని ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేసి ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) జిల్లా అధ్యక్షులు చింత నరసింహారావు, జిల్లా సహాయ కార్యదర్శి నోముల బాను చందర్, వాంకుడోత్ మోతిలాల్, అర్ ఉపేందర్, అట్టికం శేఖర్, తాటి రమేష్, ఎనగంటి లాజర్, కల్తి ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ పై కుట్రపూరిత ఆరోపణ చేయడం సరికాదు

**తంగళ్ళపల్లి, నేటిధాత్రి :**
తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల మాజీ సర్పంచ్ మాట్ల మధు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు కుట్రపూరితమైన వ్యాఖ్యలుచేయడం సరైనది కాదని కాంగ్రెస్ నాయకులు అధికార దాహంతో మాట్లాడుతున్నారని నేనే మంత్రి నేనే రాజు అనే రీతిలో కేకే మహేందర్రెడ్డి అనుచరులతోఆగడాలు చేస్తున్నారని దేశాయిపల్లిగ్రామంలో 1982లో కాంగ్రెస్ మరియు టిడిపి గవర్నమెంట్ ఇచ్చిన పట్టాలు అని అది తెలియకుండా కాంగ్రెస్ నాయకులు మాట్లాడడం సరికాదని తన అనుచరులతో రేషన్.షాపుల మంజూరు



భూముల వ్యవహారంలో తలదురుస్తూ వసూళ్ల పర్వానికి పాల్పడుతున్నారనినాలుగు సార్లు ఓడిపోయిన వ్యక్తి కేకే మహేందర్ రెడ్డి అని కేటీఆర్ తో పని చేసుకుని లబ్ధి పొందిన మీ నేతలు ఇప్పుడు కేటీఆర్ ను విమర్శించడం సరికాదు అని మరోసారి కేటీఆర్ పై అనవసరనఆరోపణలు చేస్తే ఊరుకోమని ఈ సందర్భంగా తెలియజేస్తూ ఇకనైనా నిజానిజాలు తెలుసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో కొయ్యడరమేష్ సిలివేరి చిరంజీవి అవధూత మహేందర్ కురుమ రాజయ్య గుండు ప్రేమ్ కుమార్ ఎన్నమనేని అమర్ రావు నవీన్ రెడ్డి నరేష్ భగవాన్ జీవన్ సయ్యద్ అఫ్రోచ్ రాజేశ్వర్ పాల్గొన్నారు.

# మృతుల అంతిమయాత్రలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు

**నిజాంపేట, నేటిధాత్రి :**
మండల పరిధిలోని బచ్చురాజు పల్లి గ్రామానికి చెందిన సురేష్ రోడ్డు ప్రమాదంలో మరణించగా సోమవారం బీఆర్ఎస్ పార్టీ మెదక్ నియోజకవర్గ ఇంచార్జ్ కంఠారెడ్డి తిరుపతి రెడ్డి, హాజరై పార్థివ దేహానికి నివాళులర్పించి అంత్యక్రియలకు 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు.
చల్మెడ గ్రామానికి చెందిన భాజ దుర్గయ్య అనారోగ్యంతో మృతిచెందగా ఆయన అంతిమయాత్రలో పాల్గొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. వారితో పాటు మండల ముఖ్య నాయకులు కల్వకుంట పిఏసిఎస్ చైర్మన్ అందే కొండల్



రెడ్డి , కల్వకుంట మాజీ ఎంపీటీసీ చింతల స్వామి, గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు చలమేటి నాగరాజు, లక్ష్మీ నరసింహులు, చల్మెడ మాజీ ఎంపీటీసీ బాలిరెడ్డి, సంగు స్వామి ,మండల బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు మావురం రాజు, రెడ్డి శెట్టి రవీందర్, రమావత్ నరేందర్, ఆకుల మహేష్, బాజా రమేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో

# డ్రగ్స్ రహిత తెలంగాణ పోస్టర్‌ను ఆవిష్కరించిన పోలీసు కమిషనర్

## వరంగల్ నార్కోటిక్ డీఎస్పీ సైదులు, సిఐ రవీందర్



**వరంగల్, నేటిధాత్రి**
తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్(టీఎస్ జేయు) ఆధ్వర్యంలో డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం చేపట్టబోతున్న కార్యక్రమ ప్రచార పోస్టర్ ను సోమవారం వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదకద్రవ్య వినియోగం లేని తెలంగాణ రాష్ట్రం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపు మేరకు డ్రగ్స్, మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా రాష్ట్ర ప్రజలను జాగృతం చేసేందుకు తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్రవ్యాప్త ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో యాంటి నార్కోటిక్ బ్యూరో వరంగల్ డీఎస్పీ సైదులు, సిఐ రవీందర్, తెలంగాణ టీ.ఎస్.జే.యు రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం గౌడ్ నారగోని, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, జాయింట్ సెక్రెటరీ రావుల నరేష్, జిల్లా అధ్యక్షుడు కందికొండ మోహన్, ప్రధాన కార్యదర్శి ఆవునూరి కుమారస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు కందికొండ గంగరాజు, లింగబత్తిని కృష్ణ, ఈద శ్రీనాథ్, కార్యనిర్వాహక సభ్యులు నీరుటి శ్రీహరి, అవినాష్, మోహన్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట పట్టణంలో బడా బాబులకే భరోసా..2

- ఇష్టారాజ్యంగా బహుళ అంతస్తుల నిర్మాణాలు.
- డాక్యుమెంట్లో చెప్పేది ఒకటి.. నిర్మాణాల్లో చేసేది మరొకటి..
- నిర్మాణ పనులు పూర్తవుతున్న కన్నెత్తి చూడని టౌన్ ప్లానింగ్ అధికారులు..
- పర్మిషన్ జనవాసాల కోసం..నిర్మాణం మాత్రం పక్కా కమర్షియల్..
- బడాబాబులకు ఒక న్యాయం..పేదలకు ఇంకో న్యాయమా..?





**నర్సంపేట, నేటిధాత్రి :**
నర్సంపేట పట్టణంలో బడా బాబుల రాజ్యం రోజురోజుకు పెరిగిపోతున్నది.బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపట్టేందుకు జన అవసాల కోసం ఇండ్ల నిర్మాణాల పర్మిషన్స్ తీసుకొని ఏంచక్కా కమర్షియల్ కోసం ప్రణాళికలు రూపొందిస్తున్నారు.అలాగే ప్రభుత్వ నిబంధనలను పాటించరు.పేపర్లలో చూపించేది ఒకటి.వారు నిర్మాణాలు చేపట్టేది మరొకటి. ఆ బహుళ అంతస్తులకు మున్సిపాలిటీ నిబంధనల ప్రకారం సెట్ బ్యాక్ కూడా తుంగలో తొక్కిస్తారు.ఈ బడాబాబుల వ్యవహారం నర్సంపేట పట్టణ ప్రజలు ప్రజా సంఘాల ఫిర్యాదులలో ఒక్కోక్కటి నేటిధాత్రి దినపత్రిక వెలుగులోకి తెస్తున్నది.నర్సంపేట పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు నెక్కొండ రోడ్డుకు రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వెళ్ళే రోడ్డుకు గల బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపట్టి కమర్షియల్ ఉపయోగించుకోవడానికి నిర్మాణ పనులు చక చక చేస్తున్నారు.సుమారు మూడు అంకెల గజాలలో బహుళ అంతస్తుల భవనాన్ని నిర్మాణం చేపట్టడానికి జన అవాసల కోసం ప్రభుత్వం నిబంధనల ప్రకారం పేపర్స్ ,ప్లానింగ్స్ చూపించి ప్రభుత్వ డైరెక్టరేట్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ అనుమతులు పొందారు.కానీ ఆ బహుళ అంతస్తుల భవన నిర్మాణం మాత్రం వారికి నచ్చిన రీతిలో పనులు చేస్తున్నారని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు.రోడ్డు నుండి భవనం సెట్ బ్యాక్ తో పాటు భవనం చుట్టుపక్కల నిబంధనల ప్రకారం సెట్ బ్యాక్ వదిలిపెట్టి నిర్మాణం చేపట్టాలి.అలాగే ఆ బహుళ అంతస్తుల భవనం ముందు పార్కింగ్ కోసం కింద సెల్లార్ ను కేటాయించుకున్నారు.కానీ అది కూడా వారి ఇష్టానుసారంగా సెల్లార్ లో పార్కింగ్ లేకుండా గదుల నిర్మాణాలు చెబడుతున్నారని చుట్టుపక్కల ప్రజలు ఆరోపిస్తున్నారు.నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో సామాన్య పేద ప్రజలు అవాసాల పట్ల ఇంటి నిర్మాణాల కోసం మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తులు పెడితే పర్మిషన్ల కోసం నెలల తరబడి కొర్రీలు పెట్టే అధికారులు బడాబాబులు దరఖాస్తులో చెప్పేది ఒక్కటి చేసేది మరొకటి ఐనా వారికి వెంటనే నిర్మాణాలకు పర్మిషన్లు ఇస్తున్నారని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు.నర్సంపేట మున్సిపాలిటీలో అధికారుల నిర్లక్ష్యం వలన బడాబాబులకు,పేదోళ్లకు ఒక న్యాయం లేనోళ్ళకు ఒక న్యాయం జరుగుతున్నదని బహుబాటంగా ప్రజలు చర్చించుకుంటున్నారు.

### నిర్మాణ పనులు పూర్తవుతున్న కన్నెత్తి చూడని టౌన్ ప్లానింగ్ అధికారులు..

బహుళ అంతస్తుల భవనం నిర్మాణాలు మున్సిపాలిటీలో డిటిసిపి అప్రూవల్ తో దరఖాస్తులు చేసుకున్న నేపథ్యంలో అందుకు అనుగుణంగా ఉన్నాయా లేక ప్లాన్ చెంజ్ చేసి నిర్మాణం చేపడుతున్నారా అని పరిశీలించాల్సిన మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడకపోవడం పట్ల ఆంతర్యమేమిటో అని పట్టణ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.మున్సిపాలిటీ పరిధిలో ఏవైనా ఇండ్లు నిర్మాణాలు చేపట్టేటప్పుడు గద్దళ్ళ వాలిపోయి అధికారులు ఏమైపోయారని పట్టణంలో చర్చలు జరుగుతున్నాయి.

### నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణ పనులు..

నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని నెక్కొండ రోడ్డుకు గల భవన నిర్మాణం పనులు మున్సిపాలిటీ నిబంధనలకు విరుద్ధంగా చేపడుతున్నారని టౌన్ ప్లానింగ్ అధికారిని సంధ్యారాణి తెలిపారు.సంబంధిత విషయాలను ఉన్నతాధికారులకు తెలియజేస్తామని ఆమె పేర్కొన్నారు.

# ఆరు కిలోల గంజాయి పట్టుకున్న అబ్కారి అధికారులు



**కాప్రా, నేటిధాత్రి :**
నిషేధిత డ్రగ్స్, గంజాయి కొన్న అమ్మిన కఠిన చర్యలు తప్పవని మేడ్చల్ జిల్లా అబ్కారి అధికారి నవీన్ కుమార్ హెచ్చరించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అబ్కారి ఉపఅధికారి ముకుంద్ రెడ్డి అదేశాల మేరకు అబ్కారి టస్కోర్ సిఐ భరత్ భూషన్ అధ్వర్యంలో ఆదివారం చర్లపల్లి రాంపల్లిలో దాడులు చేసి గంజాయి అమ్ముతున్న ఇద్దరిని పట్టుకున్నారు. మధ్యప్రదేశ్ చెందిన హరికుషావా వద్దనాలుగు కిలోలు, ఒరిస్సాకు చెందిన బైనాథ్ బిస్వాల్ వద్ద రెండు కిలోల గంజాయి పట్టుకుని ఘటకేసర్ అబ్కారి స్టేషన్ లో అప్పగించినట్టు తెలిపారు. ఈమేరకు కేసు నమోదు చేసి ఇద్దరి నుంచి రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో టాస్కోర్స్ సిఐ భరత్ భూషణ్ ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఫుట్ స్టైల్ ఫుట్ వేర్ షాప్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే, కార్పొరేటర్లు



**కాప్రా, నేటిధాత్రి :**
మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ హెచ్ బీ కాలనీ మెయిన్ రోడ్డులో అన్నపూర్ణ టిఫిన్ సెంటర్ దగ్గర ఫుట్ స్టైల్ ఫుట్ వేర్ షాప్‌ను ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, గుండారపు శ్రీనివాస్ రెడ్డి. అనంతరం వారు యజమాని దినేష్ టక్ కి మంచి లాభాలతో వ్యాపారం సాగాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మార్వాడి సంఘం అధ్యక్షులు కైలాష్ శర్మ, మరియు బీఆర్ఎస్ నాయకులు కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందిస్తాం

**వెల్దండ/ నేటిధాత్రి :**
ప్రభుత్వ నిబంధనల ప్రకారం.. అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందజేస్తామని నాగర్ కర్నూలు జిల్లా వెల్దండ తహసిల్దార్ కార్తీక్ కుమార్ సోమవారం అన్నారు. ఆయన మాట్లాడుతూ.. రేషన్ కార్డు కోసం ఏవిధంగా దరఖాస్తు చేసుకున్న.. ఆ కుటుంబానికి రేషన్ కార్డు తప్పనిసరిగా వస్తుందన్నారు. గ్రామాలలో ఏర్పాటుచేసిన రేషన్ కార్డుల లిస్టు ఫైనల్ లిస్టు కాదని.. అర్హులను గుర్తించి దరఖాస్తు చేసుకున్న ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు మంజూరు చేస్తామన్నారు. అర్హులై ఉండి రేషన్ కార్డు రాకుంటే గ్రామసభ ద్వారా మరోసారి రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. రేషన్ కార్డుల మంజూరు నిరంతర ప్రక్రియని పేర్కొన్నారు. ప్రజా పాలన, సమగ్ర కుటుంబ సర్వే ఆధారంగా ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు మంజూరు చేస్తామన్నారు. లబ్ధిదారులు ఆందోళన చెందకుండా ఆయా గ్రామాలలో నిర్వహించే.. గ్రామ సభలలో అధికారులు చదివే రేషన్ కార్డు లిస్టులు పరిశీలించి లిస్టులో పేర్లు నమోదు కాని వారు మరోసారి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.



# మత్తుపదార్థాల నియంత్రణపై అవగాహన సదస్సు

- యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి
- యాంటీ నార్కోటిక్స్ , వరంగల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రవీందర్

**నేటిధాత్రి, వరంగల్ :**
జులైవాడలోని గవర్నమెంట్ ప్రభుత్వ పాఠశాలలో యాంటీ నార్కోటిక్స్ బ్యూరో, వరంగల్ వారిచే గంజాయి మరియు మత్తుపదార్థాల నియంత్రణపై అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి రవీందర్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మాట్లాడుతూ, మాదక ద్రవ్యాల వాడకం, ధూమపానం, మద్యపానం ఒక ప్రమాదమైనవ్యసనాలు అని. యువతరాన్ని దారి మళ్ళించి, చెడు మార్గాల్లో నడిపిస్తున్న దురలవాట్లలో మాదక ద్రవ్యాల వినియోగం తీవ్రమైనది. హొమాదకద్రవ్యాలలో వివిధ రకాలున్నాయి అని వివరించారు. నల్లమందు, మార్ఫిన్, హెరాయిన్, చరస్, గంజాయి, మారిజువానా, కొకైన్, ఎల్.ఎస్.డి. హొమొదలైన వాటి నుండి యువత దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీఎస్పీ సైదులు హాజరై మాట్లాడుతూ, మాదక ద్రవ్యాల వాడకం వల్ల శారీరక మానసిక ప్రవర్తనలో తీవ్రమైన మార్పులు వస్తాయని, గంజాయిలో ఉండే టెట్రా హైడ్రోకెనబినాయిడ్ (టీహెచ్సీ) అనే రసాయనం వ్యక్తులను దానికి బానిసలుగా మారుస్తుందని అది మెదడుపై తీవ్ర ప్రభావం చూపి ఏకాగ్రత, జ్ఞాపకశక్తిని దెబ్బతీస్తుంది అని తెలిపారు. ఒకసారి వీటికి బానిసలైన తర్వాత వీటిని సంపాదించడానికి ఎంతటి అకృత్యాలు, నేరాలు చేయడానికైనా వెనుకాడరని వారిని రిహాబిలిటేషన్ సెంటర్‌కు తరలించి ట్రీట్మెంట్ ఇప్పిస్తారని, మాదక ద్రవ్యాల నిరోధానికి భారత ప్రభుత్వంహొనార్కోటిక్స్, డ్రగ్స్ అండ్ సైకోట్రాపిక్ సబ్స్టెన్సస్ చట్టాన్నిహొచేసిందని అన్నారు. ఈ మత్తు మందులు పండించేవారు, వ్యాపారం చేసేవారు, కలిగివున్న వారు చట్టపరంగా కఠినంగా శిక్షార్హులని వివరించారు. తదనంతరం మాదకద్రవ్యాలపై ఒక డాక్యుమెంటరీని ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్ మాస్టర్ భాస్కర్, ఉపాధ్యాయులు, భోధనేతర సిబ్బంది మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.







# పురుగుమందు సేవించి యువకుడు మృతి

**మొగుళ్లపల్లి, నేటిధాత్రి :**
మండలంలో ఒక యువకుడు తాను ప్రేమించిన అమ్మాయితో వివాహం జరగడంలో జాప్యం జరుగుతుందని. తీవ్ర మనోవేదనకు గురియై యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన మొగుళ్లపల్లి మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై బొరగల అశోక్ అందించిన సమాచారం మేరకు మండలంలోని మొట్లపల్లి గ్రామానికి చెందిన మృతుడు. సంఘ భరత్ కుమార్ (20) ఒక యువతిని ప్రేమించానని తనతోనే వివాహం జరిపించాలని తన తండ్రి సంఘ కుమారస్వామికి తెలియజేయగా. స్పందించిన తండ్రి. తల్లి చనిపోయి సంవత్సరీకము పూర్తయిన తర్వాత నీవు ప్రేమించిన అమ్మాయితో వివాహంకు సంబంధించి మాట్లాడుకుందామని ( మృతుడు ) కొడుకుకు తెలియజేశాడు. పెళ్లి విషయంలో జాప్యం జరుగుతుందని. గత మూడు రోజుల క్రితం. తన ప్రేమ విషయం పట్టించుకోవడంలేదని మృతుడు భరత్ కుమార్ ఇంట్లోని టీవీ తోపాటుగా. కిటికీ అద్దాలను పగలగొట్టడం చేయగా. తండ్రి కుమారస్వామి. కొడుకును సముదాయించాడు. ప్రేమ విషయంపై తరచుగా బాధపడుతూ క్షణికావేశంలో. ఆదివారం రాత్రి 7:30 గంటల సమయంలో తన ఇంటి నుండి వ్యవసాయ బావి వద్దకు వెళ్లి పురుగుల మందు తాగి విషయం తెలియజేయగా. హుటా హుటిన చికిత్స నిమిత్తం వరంగల్ లోని ఎంజీఎం ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి 11:18 కి చనిపోయాడని వైద్యులు నిర్ధారించగా. తండ్రి సంఘ కుమారస్వామి ఫిర్యాదు మేరకు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బి అశోక్ తెలిపారు.



# ప్రతి గ్రామంలో గ్రామ సభలు

- అర్హత గల వారికి లబ్ధి
- ఆర్డీఓ రమాదేవి

**నిజాంపేట, నేటిధాత్రి :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు పథకాలపై 21 వ నుండి 24 వ తేదీ వరకు ప్రతి గ్రామంలో గ్రామ సభలు తేదీల వారిగా నిర్వహించడం జరుగుతుంది. ఈ మేరకు నిజాంపేట మండల కేంద్రంలో గల రైతు వేదికలో అధికారులకు రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇడ్లు పథకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఏలాంటి తప్పులకు తావు లేకుండా అధికారులు నిజమైన లబ్ధిదారులను గుర్తించి గ్రామసభల ద్వారా ఎంపిక చెయ్యాలన్నారు. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి సోమలింగ రెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు ప్రీతీ, ఇమాద్ , రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ రమేష్,ఏఈఓ శ్రీలత లు ఉన్నారు.



# కలెక్టర్ ప్రావీణ్య చే అసోసియేషన్ డైరీ ఆవిష్కరణ

నేటిధాత్రి,హనుమకొండ:
హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ప్రావీణ్య చే తెలంగాణ సైకాలజిస్టుల సంఘం డైరీ ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా డిస్టిక్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ అప్పయ్య మరియు తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ హన్మకొండ డిస్టిక్ ప్రెసిడెంట్ గంగిశెట్టి శ్రీవిద్య,కార్యదర్శి దొమ్మేటి కళ్యాణి, ఉపాధ్యక్షులు విక్రమ్ రెడ్డి, మరియు డాక్టర్ శివుడు, బుడిగం సునీత తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంలో హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు శ్రీవిద్య మాట్లాడుతూ



సైకాలజీ కౌన్సిల్ ఏర్పాటు చేయాలని రక్షణ ఆరోగ్య, విద్య, వైద్య శాఖలలో సైకాలజిస్ట్రేషన్ నియమించాలని సైకాలజిస్ట సేవలు అమూల్యమైనవని ప్రజలు ఉపయోగించుకోవాలని కలెక్టర్ కి తెలపడం జరిగింది.

# ట్రాఫిక్ అవేర్నెస్ కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే

ఉప్పల్ ,నేటిధాత్రి:
నాచారం ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో నేషనల్ రోడ్ సేఫ్టీ మంత్ ట్రాఫిక్ అవేర్నెస్ పార్ట్ ఆఫ్ చిల్డ్రన్ పార్క్ ని రాష్ట్ర గవర్నర్ విష్ణు దేవ్ వర్మ మరియు మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి సోమవారం ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. ఈ కార్యక్రమంలో ఎం.ఎల్.సి పట్నం మహేందర్ రెడ్డి, డి పి ఎస్ ఛైర్మెన్ మల్క కొమురయ్య , మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ ఎమ్మెల్సీ వాణిదేవి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం డిప్యూటీ మేయర్ మూత శ్రీలత శోభన్ రెడ్డి, మల్లాపూర్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి పల్లవి స్కూల్ యజమాన్యం తదితరులు పాల్గొన్నారు.




# ఎమ్మార్వో కు వినతి పత్రం

జమ్మికుంట,నేటిధాత్రి:
ఈరోజున జమ్మికుంట తాసిల్దార్ గారికి బోయిని సమ్మయ్య మాజీ సర్పంచ్ నైనా, నాపై చేసిన ఫిర్యాదు కేవలం రాజకీయంగా వ్యక్తిగతంగా గిట్టని కొందరు వ్యక్తులు చేసిన, అసత్యపు ఆరోపణలతో చేసిన ఫిర్యాదు దానిపై విచారణ చేసి తప్పుడు ఫిర్యాదు చేసిన, వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బోయిని సమ్మయ్య,మాజీ సర్పంచ్,కోరపల్లి తేదీ 18/1/2025 రోజున జమ్మికుంట తాసిల్దార్ గారికి బోయిన సమ్మయ్య మాజీ సర్పంచ్ నైన నాపై చేసిన ఫిర్యాదు పూర్తిగా అవస్తవమైనది, అలాగే ఫిర్యాదులోని వ్యక్తులు ( జమ్మికుంట తాసిల్దార్ గారితో ఫోటో దిగిన ) భూముల తగాదాలు లేవు. కేవలం రాజకీయ మరియు వ్యక్తిగతంగా గిట్టని కొందరు వ్యక్తులు ఒక ముఠాగా ఏర్పడి, నాపై తప్పుడు ఆరోపణల తో చేసిన ఫిర్యాదు మాత్రమే అని తెలిపారు.

# కరాటే పోటీల బ్రోచర్ విడుదల



బాలానగర్ / నేటిధాత్రి:
బాలానగర్ మండల కేంద్రంలోని మోతీఘణపూర్ గ్రామంలో న్యూ పవర్ షాటోకాన్ కరాటే అకాడమీ గ్రాండ్ మాస్టర్ ఆధ్వర్యంలో.. దేశోజు నాగభూషణ చారి జ్ఞాపకార్థం.. 23వ తేదీ గురువారం మొదటి స్కూల్ లెవెల్ కరాటే పోటీలు జరుగుతున్నాయి. అ ముఖ్య అతిథిగా జడ్చర్ల సీఐ నాగరాజు, ఎస్సై తిరుపాజీ ఆహ్వానిస్తూ బ్రోచర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఆర్గనైజర్ దాసోజు వీణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ స్థాయిలో ప్రభుత్వ ఉపాధ్యాయుడి ప్రతిభ

- జాతీయ స్థాయి ఉపాధ్యాయ శిక్షణకు ఎంపిక
- ఆకట్టుకున్న తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలపై ఉపాధ్యాయుని ప్రజెంటేషన్
- జాతీయ స్థాయిలో 25వేల రూపాయల బహుమతికి ఎంపిక.

చందుర్తి,నేటిధాత్రి:
చందుర్తి మండల కేంద్రానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు మేడికాల అంజయ్య, కేంద్ర ప్రభుత్వ సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నూతన జాతీయ విద్యా విధానం(ఎన్ఈపి2020)పై రాజస్థాన్ లోని ఉదయపూర్ లో ఉపాధ్యాయులకు 21 రోజుల పాటు నిర్వహించిన ప్రత్యేక శిక్షణ కార్యక్రమంలో పాల్గొని అంజయ్య జాతీయ స్థాయిలో సిసిఆర్టి డిప్యూటీ డైరెక్టర్ రాహుల్ కుమార్ చేతులమీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. డిసెంబర్ 26 నుండి జనవరి 15 వరకు 21 రోజుల పాటు కొనసాగిన జాతీయ స్థాయి శిక్షణకు తెలంగాణ రాష్ట్రం నుంచి ఆరుగురు ఉపాధ్యాయులకు అవకాశం లభించగా వారిలో ఉపాధ్యాయుడు అంజయ్యకు చోటు లభించింది. రాజస్థాన్ రాష్ట్రం ఉదయ పూర్లోని సెంటర్ ఫర్ కల్చరల్ రీసోర్సెస్ అండ్ ట్రైనింగ్ (సీసీఆర్టీ)లో శిక్షణలో భాగంగా,నూతన జాతీయ విద్యా విధానం లక్ష్యాలు, అమలు తీరుపై నిపుణుల ఆధ్వర్యంలో శిక్షణనిచ్చారు. ఈ శిక్షణకు దేశంలోని వివిధ రాష్ట్రా లకు చెందిన 78 మంది ప్రతినిధులు హాజరయ్యారు.

**ఆకట్టుకున్న వీడియో ప్రజెంటేషన్ :**
ఆంజయ్య రూపొందించిన వీడియో ప్రజెంటేషన్ , తెలంగాణ రాష్ట్ర భౌగోళిక స్వరూపం, రాష్ట్ర ఏర్పాటుకు దారితీసిన పరిస్థితులు, రాష్ట్రంలో సాధించిన ప్రగతి, రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలు,మన రాష్ట్ర పండుగలైన బతుకమ్మ. బోనాల వేడుక ప్రాముఖ్యత, తెలంగాణ హెరిటేజ్ వంటి పలు అంశాలను జాతీయ స్థాయి ప్రతినిధుల ముందు 30అంశాల పై ,30 నిమిషాల నిడివి గల పిపిటి, వీడియో ప్రజెంటేషన్ రూపంలో వివరించారు. బతుకమ్మ ఆట, పాటలను, తెలంగాణ జానపదాలను తెలంగాణ గీతం , తెలంగాణ చిహ్నాలు, రాష్ట్ర సరిహద్దు భాష సంస్కృతి సంప్రదాయాలు ప్రదర్శించి, తెలంగాణ గొప్పదనాన్ని చాటిచెప్పిన రాష్ట్ర ఆంజయ్యను సీసీఆర్టీ డైరెక్టర్ అభినందించారు.



**అంజయ్యకు సిక్కిం ప్రతినిధుల సన్మానం:**
ప్రజంటేషన్ రూపొందించడం, ప్రదర్శించడం, శిక్షణలో చురుకుగా పాల్గొనడం పై అంజయ్య అవగాహన కల్పించగా అంజయ్యను అభినందిస్తు సిక్కిం ప్రతినిధులు, తమ సంప్రదాయ విధానంలో సన్మానించి గౌరవించారు.

**తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టిన ఉపాధ్యాయులు:**
అంజయ్యతో పాటు మన రాష్ట్రం నుండి పాల్గొన్న ఉపాధ్యాయ బృందం,
వివిధ రాష్ట్రాల నుండి హాజరైన ప్రతినిధుల ముందు తెలంగాణ సాంప్రదాయ వస్త్రధారణతో , తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టే బతుకమ్మ ఆట, బోనాలు, పోతురాజు, తెలంగాణ ఉద్యమ పాటలతో నార్త్ ఇండియా ప్రతినిధులను అబ్బుర పరిచారు.

**జాతీయ స్థాయి ప్రతిభ పురస్కారానికి ఎంపిక :**
ప్రభుత్వ ఉపాధ్యాయునిగా అంజయ్య అందిస్తున్న ఉత్తమ సేవలను గుర్తించి,వోడాఫోన్ ఐడియా ఫౌండేషన్ జాతీయ స్థాయిలో ఉపాధ్యాయుల ప్రతిభను, ఉత్తమ సేవలను ప్రోత్సహించేందుకు అందించే ఇరవై ఐదు వేల రూపాయల ఉపాధ్యాయ స్కాలర్షిప్ ను ఈ ఏడాది అంజయ్య అందుకున్నాడు. ఈ సందర్భంగా అంజయ్యను పలువురు అధికారులు , ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, నాయకులు అభినందించారు.

# టీయూడబ్ల్యూజే (హెచ్143) వరంగల్ జిల్లా కమిటీ ఎన్నిక

- జిల్లా అధ్యక్షుడిగా కోరుకొప్పుల నరేందర్, ప్రధాన కార్యదర్శిగా వాంకిడి శ్రీనివాస్ ఏకగ్రీవ ఎన్నిక
- వరంగల్ జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడిగా నవనీత్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా నీలం శివ ఏకగ్రీవ ఎన్నిక



టీయూడబ్ల్యూజే (హెచ్143) వరంగల్ జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు నవనీత్ గౌడ్..



టీయూడబ్ల్యూజే (హెచ్143) వరంగల్ జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి నీలం శివ..

వరంగల్, నేటిధాత్రి
తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీయూడబ్ల్యూజే- హెచ్ 143) వరంగల్ జిల్లా కమిటీ సమావేశం ఆదివారం హనుమకొండలోని హరిత హోటల్లో జరిగింది. యూనియన్ రాష్ట్ర కోశాధికారి, ఎన్నికల అధికారి యోగానంద్ నూతన కమిటీని ప్రకటించారు. జిల్లా కమిటీ అధ్యక్షుడిగా కోరుకొప్పుల నరేందర్, ప్రధాన కార్యదర్శిగా వాంకిడి శ్రీని వాస్, కోశాధికారిగా రాపెల్లి ఉపేందర్ ఎంపిక య్యారు. ఉపాధ్యక్షులుగా తౌటి కామేశ్వర్, కంది భరత్కుమార్, సతీష్, వర్ధన్నపేట, టి.నరేష్, కమటం వేణుగోపాల్, బండి రాజును నియమించారు. సహాయ కార్యదర్శులుగా కోల జనార్ధన్, గిరగాని శ్రీనివాస్ గౌడ్, భూసారపు వెంకటే శ్వర్లు, పి.కుమారస్వామి, ఎం.హెచ్. ముజాహిద్, టి.రమేష్ ఎంపిక య్యారు. కార్యవర్గ సభ్యులుగా పులిశేరు వేణు, బి.సంతోష్, వనం భాస్కర్, ప్రదీప్రెడ్డి, చిప్ప సుధాకర్, జయకృష్ణ, రమేష్ పేర్లను ప్రకటించారు. అదేవిధంగా వరంగల్ జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కమిటీని ప్రకటించారు. అధ్యక్షుడిగా మిట్ట నవనీత్, ప్రధాన కార్యదర్శిగా నీలం శివ, కోశాధికారిగా బైరి శ్రీని వాస్, ఉపాధ్యక్షులుగా పెండెం జయ్, బుర్ర వేణు, విద్యా సాగర్, కిరణ్కుమార్, ఎంపికయ్యారు. సహాయ కార్యదర్శు లుగా అనిల్, కొయ్యడ సనత్, రాయరాకుల ప్రభాకర్ ఎంపికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా సంతోష్, రాజేష్, చందు, కృష్ణ, యుగేంధర్, రాగం నరేందర్, గోప గాని శోభన్ పేర్లను ప్రకటించారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీలను నియమించిన రాష్ట్ర అధ్యక్షుడు అల్లం నారాయణ, ప్రధాన కార్యదర్శి మారుతీసాగర్, రాష్ట్ర ఉపాధ్య క్షుడు బీ.ఆర్.లెనిన్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సీహెచ్.సు ధాకర్, రాష్ట్ర కార్యదర్శి తడుక రాజ్నారాయణ, ఎన్నికల సహఅధికారి మెండు రవిందర్ లకు నూతన కమిటీ అధ్యక్ష, కార్యద ర్శులు, కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఉపాధ్యాయులపై దాడులు సరైనవి కావు

- పీ ఆర్ టి యు టీఎస్ రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు పింగిలి విజయపాల్ రెడ్డి

మొగుళ్ళపల్లి నేటిధాత్రి:
విద్యార్థులకు క్రమశిక్షణతో విద్యాబుద్ధులు నేర్పుతూ..దేశభక్తులుగా తీర్చిదిద్ది...సమాజంలో ఉన్నతమైన స్థానంలో నిలబెట్టే ఉపాధ్యాయులపై దాడులు సరైనవి కావని పీ ఆర్ టి యు టీఎస్ రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు..మొగుళ్ళపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పింగిలి విజయపాల్ రెడ్డి అన్నారు. తుక్కుగూడ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శ్రీరాములుపై చేసిన దాడిని ఖండిస్తూ..నేడు పీ ఆర్ టి యు టీఎస్ సంఘం పిలుపు మేరకు మండలంలోని ఉపాధ్యాయులందరూ నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పీ ఆర్ టి యు టీఎస్ రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు పింగిలి విజయపాల్ రెడ్డి, మండల అధ్యక్షుడు పోలు నాగరాజులు మాట్లాడారు. ప్రధానోపాధ్యాయుడిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. అలాగే దాడి చేసిన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా సుమోటోగా కేసు




నమోదు చేయాలన్నారు. ఉపాధ్యాయులమంతా ఐక్యంగా ఉండి ఇలాంటి సంఘటనలను పూర్తిగా వ్యతిరేకిస్తున్నామన్నారు. పాఠశాల ఆవరణంలో కుల, మత ప్రస్తావన లేకుండా సామరస్య పూరిత వాతావరణం కలిగి ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పీ ఆర్ టి యు టీఎస్ మండల ప్రధాన కార్యదర్శి గడ్డం అనిల్ కుమార్, ఎస్సీ, ఎస్టీ జిల్లా అధ్యక్షులు గొర్రె విజయభాస్కర్, జిల్లా కార్యదర్శి బోయిని కుమారస్వామి, మరియు ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు రాజయ్య, సురేందర్ రాజు, చందర్, భాగ్య,, లలిత, కళ్యాణి, పద్మ, స్పందన తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారకి రేషన్ కార్డులు అందజేస్తాం

**యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు చీమల సందీప్ వెల్లడి**

కాటారం నేటి ధాత్రి
అర్హులైన వారందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డులు అందజేస్తుందని యూత్ కాంగ్రెస్ మంథని నియోజకవర్గ అధ్యక్షులు చీమల సందీప్ వెల్లడించారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు అందజేసే కార్యక్రమాన్ని సమర్థవంతంగా, పారదర్శకంగా చేపడుతోందని వివరించారు. గత పదేళ్లుగా కొత్తగా రేషన్ కార్డులు గత ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో ఏర్పడ్డ సంక్షోభం నుంచి, ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన తర్వాత అందజేస్తున్న రేషన్ కార్డుల ప్రక్రియలో కొంతమేరకు జాప్యం జరుగుతున్నప్పటికీ, అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు అందజేస్తామని ఆయన పేర్కొన్నారు . రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి, స్థానిక శాసనసభ్యులు, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మార్గదర్శకాల మేరకు అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు అందజేసే బాధ్యతను ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్త భుజస్కందాలపై వేసుకొని పేద బడుగు బలహీన వర్గాలకు చేయూతనిచ్చేందుకు కంకణ బద్దులైమై ఉన్నామని స్పష్టం చేశారు. కొంతమంది ప్రభుత్వం పై దుష్ప్రచారం చేయడం తగదని పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలు చేపడుతున్నప్పుడు కొంతమేరకు ఆలస్యం జరిగినప్పటికీ, అర్హులైన వారి ఎంపిక ప్రక్రియను పారదర్శకంగా చేపట్టి అందరికీ సమ న్యాయం చేస్తామని ఆయన వివరించారు. సామాజిక మాధ్యమాల్లో వస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజలు



నమ్మవద్దని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాలకు ఆపద్బాంధవులుగా, అండదండగా ఉంటామని మరొక్కసారి విస్పష్టంగా వెల్లడిస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు.

# తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూరికి ఘనంగా వీడ్కోలు




హైదరాబాద్, నేటిధాత్రి (లీగల్):
సోమవారం రోజున తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అలోక్ అరాధేకి వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం అలోక్ అరాధే గారికి తెలంగాణ హైకోర్టు నుండి బాంబే హైకోర్టుకు బదిలీ అయిన నేపథ్యంలో నిర్వహించబడింది. ఈ ఫేర్వెల్ కార్యక్రమం హైదరాబాద్లోని హైకోర్టు అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్లో నిర్వహించబడింది. ఈ సందర్భంగా తెలంగాణ హైకోర్టు యాక్టింగ్ చీఫ్ జస్టిస్ సుజయ్ పాల్ , హైకోర్టు న్యాయమూర్తులు, హైకోర్టు అడ్వొకేట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి , కార్యదర్శి శాంతి భూషణ్ రావు , శారద కటకం , రాజ్కుమార్ , పలువురు న్యాయవాదులు మరియు మొమిన్ రోషన్ జమీర్, న్యాయవాది, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు సోషల్ మీడియా ఇన్ఛార్జ్, లీగల్ సెల్ (చట్టం, మానవ హక్కులు మరియు ఆర్టీఐ విభాగం), తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మరియు పలువురు. టీపీసీసీ లీగల్ సెల్ సభ్యులు పాల్గొన్నారు.

# నిబంధనలు పాటిస్తూ వాహనం నడపాలి: డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి



కాటారం, నేటిధాత్రి:
నిబంధనలను పాటిస్తూ, వాహనం నడపాలని కాటారం డిఎస్పి జి రామ్మోహన్ రెడ్డి సూచించారు. జాతీయ రోడ్డు భద్రత మహోత్సవాలలో భాగంగా సోమవారం పోలీస్ స్టేషన్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ఆటో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను నివారించాలంటే రహదారి భద్రత నియమాలను పాటించాలని సూచించారు. తాగి వాహనాలు నడిపినట్లయితే చర్యలు తీసుకుంటామని అన్నారు. పరిమితికి మించి వాహనాల్లో ప్రయాణికులు తరలించవద్దని సూచించారు. రోడ్డు భద్రత తో పాటు ట్రాఫిక్ నియమాలను గురించి తెలుసుకోవాలన్నారు. రోడ్డుపైకి వచ్చే సమయంలో సరైన ధ్రువీకరణ పత్రలతో పాటు ఇన్సూరెన్స్లు తప్పకుండా చేయించుకోవాలని సూచించారు. ఆటో వాహనంలో అనుమతి మేరకే ప్రయాణికులను తరలించాలని నిబంధనలు ఉల్లంఘించి ఎక్కువ సంఖ్యలో ప్రయాణికులను తరలిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనుమానిత వ్యక్తులను వాహనాలలో ఎక్కించుకోవద్దని, అనుమానిత వ్యక్తులు గ్రామాలలో సంచరించినట్లయితే డయల్ 100 నెంబర్ కు ఫోన్ చేసి వివరాలను తెలియజేయాలని , వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని పేర్కొన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపినట్లయితే కేసులు తప్పవని అన్నారు. డ్రైవర్లు తప్పనిసరిగా లైసెన్సులు పొంది ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై అభినవ్, ప్రొబిషనరీ ఎస్సై హేమలత, పోలీసు సిబ్బంది, ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు

# అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు

**గణపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ వేపాక రాజేందర్**

గణపురం,నేటిధాత్రి:
గణపురం మండలం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్ నేటి ధాత్రితో మాట్లాడుతూ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశానుసారం నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డుతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరో నాలుగు సంక్షేమ పథకాల అమలుకు శ్రీకారం చుట్టింది
రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు నిజమైన లబ్ధిదారుల ఎంపిక పారదర్శకత ప్రాధాన్యతనిస్తూ ,తేదీ: 21-01-2025, నుండి గ్రామసభల ద్వారా లబ్ధిదారులను గుర్తించడం జరుగుతుంది కావునఅధికారులు కాంగ్రెస్ పార్టీ లీడర్లందరూ సమన్వయం చేసుకుంటూ గ్రామసభలను విజయవంతం చేయగలరుముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ లీడర్లు అందరు కూడా గ్రామ సభలను దగ్గర ఉండి నడిపించాలిప్రజల ఎవ్వరు కూడా అపోహలను,



బిఆర్ఎస్ పార్టీ చేసే అసత్యాలను నమ్మవద్దు, లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ నిరంతరంగా సంబంధిత అధికారుల ద్వారా గ్రామసభల ద్వారా అప్లికేషన్ చేసుకోవచ్చు ఎవ్వరు అధైర్య పడొద్దు
కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అనే విషయాన్ని ప్రజలు మర్చి పోవద్దు అని తెలియజేశారు

# కొడిమ్యాల ఎస్సై సందీప్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

కొడిమ్యాల,నేటిధాత్రి:
జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలో ఎస్సై సందీప్ ఆధ్వర్యంలో తెలంగాణ పత్రిక 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఎస్సై సందీప్ మాట్లాడుతూ నేటి సమాజంలో పత్రికల పాత్ర చాలా కీలకమైనది. సమాజానికి, ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా, పత్రికలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి చేరవేస్తూ ప్రజలను చైతన్యవంతులను చేసేటివిసమాజంలో ఎలాంటి సమస్య అయినా ప్రజల్లోకి తీసుకెళ్లాలంటే పాత్రికేయుల పాత్ర ఎంతో ముఖ్యమని ఎలాంటి రాజకీయ పార్టీకి కొమ్ముకాయకుండా నిజాలను నిర్భయంగా రాస్తూ అతీత కాలంలోనే అనేక మంది పాఠకులను సొంతం చేసుకుందన్నారు. పాఠకుల నుండి విశిష్ట ఆదరణ పొందుతున్న తెలంగాణ పత్రికకు తెలంగాణ పత్రిక పాఠకులకు యాజమాన్యానికి సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, తెలంగాణ పత్రిక కొడిమ్యాల రిపోర్టర్ చెన్న దేవేందర్, మార్గం అశోక్, తెలంగాణ పత్రిక తెలంగాణ స్టేట్ ఇంచార్జ్ కాముని శ్రీనివాస్. జిల్లా స్టాపర్ కళ్లెం శ్రీనివాస్. పాత్రికేయులు టి యు డబ్ల్యు జే ఐ



జేయు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పర్లపల్లి జలంధర్,కంచర్ల గంగా చారి, కొండూరి ప్రవీణ్ కుమార్,కట్టే కోల రాజేంద్రప్రసాద్, బల్ల చిన్న అంజయ్య, తదితరులు అంకం మహేందర్ పాల్గొన్నారు.



గతంతో పోలిస్తే మార్కెట్‌లో ఎమర్జెన్సీ కాంట్రాసెప్టివ్ పిల్స్ విరివిగా దొరుకుతున్నాయి. అయితే, వీటి వాడకం వల్ల అనర్థాలున్నాయని ఎక్కడో చదివాను. అసలు వీటిని ఎలా వాడాలి, ఎలాంటి సందర్భాల్లో వాడాలి?

ఓ పాఠకురాలు

# ఎమర్జెన్సీ ఎంతో అనర్థం

ఎమర్జెన్సీ కాంట్రాసెప్టివ్ అనేది కలయిక తర్వాత గర్భాన్ని నిరోధించే ఒక సాధనం. జ్వరం మాత్రలతరహాలో ఇవి మందుల షాపుల్లో సులభంగా దొరుకుతున్నాయి. దీంతో ఇష్టారీతిగా వాడుతున్నారు. కలయిక సమయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకుండా, తర్వాత గర్భనిరోధానికంటూ ఎడాపెడా మింగే స్తున్నారు. ఇది చాలా ప్రమాదకరం. ఎమర్జెన్సీ కాంట్రాసెప్టివ్ పిల్స్‌ను ఎలాంటి సందర్భాల్లో వాడాలన్న దాని మీద మనకు అవగాహన ఉండాలి.
రోజూ వాడే కాంట్రాసెప్టివ్ మాత్రలు పొరపాటున మర్చిపోయినా, కలయిక సమయంలో కండోమ్ చిరిగిపోయినా గర్భం రాకుండా ఉండాలంటే 72 గంటలలోపు వీటిని ఉపయోగించవచ్చు. రేప్ తరహా సంఘటనలు జరిగిన సందర్భాలలోనూ వాడవచ్చు.
అయితే, ఎలాంటి జాగ్రత్తలూ లేకుండా సంభోగంలోపాల్గొని.. ఆ తర్వాత మెడికల్ షాపుల నుంచి ఎమర్జెన్సీ కాంట్రాసెప్టివ్ పిల్స్ తెచ్చుకుని సొంతంగా వాడేయడం ఇటీవల ఎక్కువ అవుతున్నది. ఇది ఆడవాళ్ల ఆరోగ్యాన్ని ప్రమాదంలో నెట్టేస్తున్నది. ఎందుకంటే నోటి మాత్రల రూపంలో ఉండే వీటిని, గర్భ నిరోధకానికి వాడే కాంట్రాసెప్టివ్ పిల్స్‌తో పోలిస్తే అధిక మోతాదులో తీసుకోవాల్సి ఉంటుంది. ఇవన్నీ హార్మోన్లకు సంబంధించిన మాత్రలే. దీంతో శరీరంలో హార్మోన్ల అసమతౌల్యం ఏర్పడుతుంది. రుతుక్రమంలో ఎగుడుదిగుళ్లు వస్తాయి.
అధిక రక్తస్రావం జరుగుతుంది. వీటివల్ల ట్యూబ్‌ప్రెగ్నెన్సీలాంటివి ఏర్పడే ప్రమాదం ఉంది. అంటేర్భాశయంలో కాకుండా బయట (ఫాలోపియన్ ట్యూబ్‌లో) పిండం ఏర్పడుతుంది. అలాంటప్పుడు మధ్య మధ్యలో స్పాటింగ్ కనపడుతుంది. కాబట్టి ప్రెగ్నెన్సీ అన్నది తెలీదు. ఇది అత్యంత ప్రమాదకరం. ఇలాంటి ప్రెగ్నెన్సీలో ట్యూబ్ పగిలిపోయి, అంతర్గత రక్త స్రావం జరుగుతుంది. దీనివల్ల ప్రాణాలు కోల్పోయిన వాళ్లూ ఉన్నారు. ఒక వ్యక్తి జీవితకాలంలో ఒకటి లేదా రెండుసార్లు మాత్రమే ఎమర్జెన్సీ కాంట్రాసెప్టివ్ పిల్స్ వాడాలి. అది కూడా డాక్టర్‌ను సంప్రదించి మాత్రమే. ఎందుకంటే, అందులో కూడా చాలా రకాలు ఉంటాయి. వాడాల్సిన మోతాదులోనూ తేడాలు ఉంటాయి. వాళ్లకు ఏది సరిపోతుంది అన్నది డాక్టర్లే చెప్పగలరు. అందుకే ఎలాంటి జాగ్రత్తలూ తీసుకోకుండా సంభోగంలో పాల్గొంటే వెంటనే మీగైనకాలజిస్టునో, దగ్గరలో ఉన్న ఫ్యామిలీ క్లినిక్‌నోసంప్రదించడం మేలు.

# హలో.. ఫ్యామిలీ డాక్టర్



డాక్టర్ మామయ్య, డాక్టర్ బాబాయ్, డాక్టర్ పిన్ని.. ఒకప్పుడు ఫ్యామిలీ డాక్టర్ ముద్దు పేర్లు. అంతగా కుటుంబంలో కలిసిపోయేవారు. నాన్న బీపీ ఎంతో, అమ్మ షుగర్ ఏ స్థాయిలో ఉందో పరీక్షించకుండానే చెప్పేవారు ఆయన. తాతయ్య మందుల చిట్టా.. ఆయన నోటి చివరనే ఉండేది. పిల్లలంటే మరీ ప్రేమ. స్కూలు కబుర్లు, గల్లీ క్రికెట్ స్కోర్లు, ఇష్టమైన కార్టూన్ క్యారెక్టర్లు.. ఇలా వాళ్లకు నచ్చిన ముచ్చట్లు చెబుతూ రక్కున ఇంజెక్షన్ పొడిచేసేవారు. చీమ కుట్టినంత సేపే నొప్పి. అంతలోనే సొరుగులోంచి ఓ చాక్లెట్ తీసిచ్చి 'గుడ్ బాయ్' అని భుజం తట్టేవారు. పరీక్షల అవసరం లేకుండా రోగాన్ని గుర్తించడం ఆయనకే చెల్లు. ఫీజు ఓ సమస్యే కాదు. ఉన్నప్పుడే ఇవ్వొచ్చు. అవసరమైతే ఫోన్‌లోనూ స్పందించేవారు. ఆయన పేరు తలచుకోగానే సగం రోగం నయమైపోయేది. ప్రతి కాలనీలో ఫలానా డాక్టర్ క్లినిక్ అంటే ఓ ల్యాండ్‌మార్క్. ఆయనకు కుటుంబ ఆరోగ్య చరిత్ర తెలుసు, కుటుంబ జన్యు చరిత్ర తెలుసు. దీంతో గుర్తు చేయాల్సిన సమయంలో గుర్తుచేసేవారు, హెచ్చరించాల్సిన సమయంలో హెచ్చరించేవారు. వైద్యం వ్యాపారమయం అయిపోయాక.. ఆ డాక్టరంకుల్ క్రమంగా కనుమరుగు అవుతున్నారు. అద్దాల హాస్పిటల్స్ మోజులో ఆయనను మనం దూరం చేసుకుంటున్నాం.. కార్పొరేట్ కెరీర్‌లో చిక్కుకుపోయి మనకూ అతను దూరం అవుతున్నాడు. ఈ రోజు ఫ్యామిలీ మెడిసిన్ డే!

# యాలకులు ఓ సూపర్‌ఫుడ్



సన్నగా నాజూగ్గా ఉండాలనుకుంటున్నారా? కొవ్వు తగ్గించుకోవడానికి ప్రయత్నిస్తున్నారా? దీనికి యాలకులు మంచి ఎంపిక అంటున్నది ఓ కొత్త పరిశోధన. యాలకులను భోజనంలో భాగం చేసుకుంటే ఆకలి పెరగడం, కొవ్వు తగ్గడం, ఇన్‌ఫ్లమేషన్ తగ్గడం లాంటి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుతాయట. యూకలిప్టస్, పుదీనా, మిరియాలు కలగలిసిన సువాసన ఉండే యాలకులు ఒక్క భారతదేశమే కాదు.. ప్రపంచం అంతటా ఆదరణ పొందిన మసాలా దినుసు. ఈ అధ్యయనాన్ని టెక్సాస్ కాలేజ్ ఆఫ్ అగ్రికల్చర్ అండ్ లైఫ్ సైన్సెస్‌కు చెందిన పరిశోధకులు జరిపారు. అంతిమంగా యాలకులను 'సూపర్ ఫుడ్'గా తేల్చారు.
"ఈ చిన్ని సుగంధద్రవ్యం శరీరంలో కేలరీలను కరిగించి, బరువును క్రమబద్ధం చేస్తుంది. అదే సమయంలో ఆకలిని, తినే ఆహారం మోతాదును పెంచు తుందని మేం కనుగొన్నాం" అంటారు పరిశోధనలో ముఖ్యపాత్ర పోషించిన లూయిస్ సిజ్‌నరోస్ జెవెలస్. ఈ అధ్యయనం ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ మాలిక్యులర్ సైన్సెస్‌లో ప్రచురితమైంది. ఎంపికచేసిన జంతువులకు యాలకులను ఆహారంగా ఇచ్చి పరీక్షించారు నిపుణులు. నిర్ణీత వ్యవధి తర్వాత వాటిలో సానుకూల మార్పు వచ్చింది. మనం రోజుకు 10 యాలకులను ఆహారంలో భాగం చేసుకోవచ్చు.

## గుడ్డు పరిమితికి మించి తీసుకుంటే

# ఏమవుతుంది..?!



శరీరానికి అవసరమైన అన్ని పోషకాలు తక్కువ ఖర్చుతో లభించాలంటే అందరి ఆప్షన్ కోడిగుడ్డు. అటు రుచిలో, ఇటు ఆరోగ్య ప్రయోజనాలు అందించడంలో ముందుండే ఎగ్‌కే చాలా మంది ఓటేస్తుంటారు. రోజంతా అలసట లేకుండా పనిచేసేందుకు అవసరమైన శక్తి, విటమిన్స్, మినరల్స్‌తో నిండిన ఎగ్ సంపూర్ణ ఆహారంగా వైద్యులు చెబుతుంటారు. అయితే ఎగ్స్ తీసుకోవడం ద్వారా స్టోర్ అయిన శక్తిని ఎలా బర్న్ చేయాలనే విషయం కీలకమని పోషకాహార నిపుణులు పేర్కొంటున్నారు.
పోషకాల గని అయిన ఎగ్స్ రోజుకు ఎన్ని తీసుకుంటే మేలనే విషయంలో ఎన్నో అపోహలున్నాయి. ఎగ్స్ ఎంత మోతాదులో తీసుకోవాలనేది ఆయా వ్యక్తుల వయసు, వారు చేసే పనులు, వారి ఆరోగ్య పరిస్థితి వంటి వివిధ అంశాలపై ఆధారపడి ఉంటుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. కోడిగుడ్లు అవసరానికి మించి తీసుకుంటే శరీరంలో కొలెస్ట్రాల్ పేరుకుపోయే ప్రమాదం ఉంది. ఎగ్‌తో కూడిన బ్రేక్‌ఫాస్ట్ తీసుకునే వారిలో ఎగ్ లేకుండా బ్రేక్‌ఫాస్ట్ చేసేవారితో పోలిస్తే కొలెస్ట్రాల్ అధికంగా ఉన్నట్టు జామా జర్నల్‌లో ప్రచురితమైన అధ్యయనం వెల్లడించింది. కొలెస్ట్రాల్ పెరిగితే హృద్రోగ ముప్పు కూడా పెరిగే అవకాశం ఉంది. ఇక పరిమితికి మించి గుడ్డు తినేవారిలో బరువు పెరిగే అవకాశం ఉంది. ఫైబర్, ప్రొటీన్ ఎగ్స్‌లో అధికంగా ఉన్నా వీటిని అతిగా తింటే బరువు పెరిగే ప్రమాదం పొంచిఉంది. గుడ్డు పరిమితికి మించి తింటే గ్యాస్, కడుపుబ్బరం, వికారం వంటి అజీర్తి సమస్యలు వెంటాడతాయి.
సమతులాహారం తీసుకునే విషయంలో పెద్దలు రోజుకో గుడ్డు చొప్పున వారానికి మూడు నుంచి నాలుగుసార్లు గుడ్డు తినడం మేలని ప్రముఖ పోషకాహార నిపుణులు రూపాలి దత్తా సూచించారు. ఇక పిల్లలు ఎలాంటి సంకోచం లేకుండా ప్రతిరోజూ ఒక గుడ్డు తీసుకోవచ్చని చెబుతున్నారు. హృద్రోగ సమస్యలు, అధిక కొలెస్ట్రాల్‌తో బాధపడేవారు వారానికి మూడు గుడ్లు తీసుకుంటే సరిపోతుందని చెప్పారు.

# మధుమేహం.. ఆయుర్వేదం

**మధుమేహం దీర్ఘకాలిక జీవనశైలి వ్యాధి. గత నాలుగేండ్లలో దేశంలో 10 కోట్లమంది కొత్త రోగులు పుట్టుకొచ్చినట్టు లెక్కలు చెబుతున్నాయి. ఆరోగ్యకరమైన జీవనశైలి, పోషకాహారం, వ్యాయామం, ఆయుర్వేద మూలికలతో రక్తంలో చక్కెర స్థాయులను నియంత్రణలో తెచ్చుకోవడం సాధ్యమేనని సంప్రదాయ వైద్యులు చెబుతున్నారు. ఈ మూలికలు మధు మేహ మహమ్మారి నియంత్రణలో ఎంతో సాయపడతాయి.**



### తిప్పతీగ

శాస్త్రీయనామం టినోస్పోరా కార్డిఫోలియా. ఇది శరీరంలో ఇన్సులిన్ విడుదలను ప్రభావితం చేసి చక్కెర స్థాయులను నియంత్రిస్తుంది. తిప్పతీగలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. ఇందులో ఉండే యాంటీఆక్సిడెంట్స్.. పాంక్రియాటిక్ బీటా సెల్స్‌ను సంరక్షిస్తాయి. డయాబెటిస్‌తో సంబంధం కలిగిన ఆక్సిడేటివ్ స్ట్రెస్‌ను తగ్గిస్తాయి. మధుమేహ రోగులకు తిప్పతీగ ఆరోగ్యప్రదాయిని.

### కాకర

చేదు కాకరను ఆయుర్వేదంలో అనాదిగా ఉపయోగిస్తూనే ఉన్నారు. ఇందులో మధుమేహాన్ని కట్టడిచేసే లక్షణాలు ఉన్నాయి. కాకరలో ఉండే పాలిపప్టైడ్ పి రక్తంలో చక్కెరను తగ్గించడంలో దోహదపడుతుంది. అంతేకాదు, కాకర శరీరం గ్లూకోజ్‌ను వినియోగించుకునే క్రమాన్ని మెరుగుపరుస్తుంది. ఇన్సులిన్ విడుదలను క్రమబద్ధం చేస్తుంది కాబట్టి, డయాబెటిస్ నిర్వహణకు మంచి ఎంపికగా నిలుస్తుంది.

### నేరేడు

వానకాలంలో విరివిగా దొరికే పండు. దీనిలో హైపోగ్లైసిమిక్ లక్షణాలు ఉంటాయి. అలా రక్తంలో చక్కెర స్థాయులను తగ్గించడంలో సాయపడుతుంది. నేరేడులో ఆంథోసైనిన్‌లు, ఎలాజిక్ ఆమ్లం, పాలిఫినాల్స్ లాంటి మూలకాలూ ఉంటాయి. ఇవి కూడా రక్తంలో చక్కెర స్థాయిని తగ్గించడంలో తమవంతు పాత్ర పోషిస్తాయి. నేరేడు తినడం, రసం తాగడం వల్ల రక్తంలో గ్లూకోజ్ స్థాయులు నియంత్రణలోకి వస్తాయి. ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచి, మధుమేహం వల్ల తలెత్తే ఇతర సమస్యల ముప్పును తగ్గిస్తుంది. ఇందులో అధిక డైటరీ ఫైబర్ ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర కలిసిపోయే క్రమాన్ని నెమ్మదింపజేస్తుంది. రోజువారీ ఆహారంలో గుప్పెడు నేరేడు పండ్లను భాగం చేసుకుంటే డయాబెటిస్ నియంత్రణలో ఉన్నట్టే.

### పొడపత్రి

జిమ్నెమా సిల్వెస్టర్ దీని శాస్త్రీయనామం. పుట్టభద్ర, మధునాశిని మారుపేర్లు. పొడపత్రి డయాబెటిస్ నిర్వహణకు ప్రకృతి అందజేసిన అద్భుతమైన ఆకు. రక్తంలో గ్లూకోజ్ కలిసిపోయే క్రమాన్ని తగ్గించడం ద్వారా చక్కెర స్థాయులను కట్టడి చేస్తుంది. ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచుతుంది. పైగా చక్కెర అంటే చెవికోసుకొనే చాపల్యాన్ని వదల గొడుతుంది. ఇన్సులిన్‌ను స్రవించే క్లోమగ్రంథికి అండగా నిలుస్తుంది.

### ఉసిరి

ఆయు ర్వేదంలో ఉసిరి ఓ అద్భుతమైన వనమూలిక. రక్తంలో చక్కెర స్థాయులను నియంత్రణలో ఉంచడం.. ఉసిరి కలిగించే ఆరోగ్య ప్రయోజనాల్లో ఒకటి.. విటమిన్-సి, యాంటీ ఆక్సిడెంట్ల గని అయిన ఉసిరి శరీరంలో క్లోమ గ్రంథి పనితీరును మెరుగుపరుస్తుంది. ఇన్సులిన్ విడుదలను పెంచుతుంది. మధుమేహంతో సంబంధం కలిగిన ఆక్సిడేటివ్ స్ట్రెస్, ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గించడంలో సహాయకారి.
..ఇవన్నీ మధుమేహ రోగికి సమగ్ర రక్షణ ఇవ్వకపోవచ్చు. కానీ, రక్తంలో చక్కెర స్థాయుల నిర్వహణలో కీలకపాత్ర పోషిస్తాయి. ఇన్సులిన్ సెన్సిటివిటీ మెరుగుపరచడం మొదలు ఆక్సిడేటివ్ స్ట్రెస్ తగ్గించడం వరకు అనేక ప్రయోజనాలను కలిగిస్తాయి.

# సలాడ్స్‌ను మరింత ఆరోగ్యకరంగా తయారుచేసుకోవాలంటే..!

**న్యూఢిల్లీ,నేటిధాత్రి:**
తేలికపాటి ఆహారంతో పాటు మెరుగైన పోషకాలు, విటమిన్లతో కూడిన ఆహారం అంటే ముందుగా గుర్తుకువచ్చేది వెజ్ సలాడ్స్. సలాడ్స్‌ను రుచికరంగా మలచాలనే ప్రయత్నంలో చాలా మంది అందులో పోషకాలు తగినన్ని ఉన్నాయా లేదా అనే విషయం మరిచిపోతున్నారు. విటమిన్లు, పోషకాలు సంపూర్ణంగా ఉండేలా సలాడ్స్ తయారుచేసుకుంటే తేలికపాటి ఆహారంతో పాటు శరీరానికి అవసరమైన శక్తినీ, ఉత్తేజాన్నీ, ఆరోగ్య ప్రయోజనాలనూ పొందవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.విటమిన్ రిచ్ సలాడ్ బౌల్ తయారుచేసుకోవడంలో కొన్ని జాగ్రత్తలు పాటిస్తే పోషకాల గనిని రోజూ తీసుకోవచ్చు. సలాడ్స్‌లో అవకాడో, బ్రకోలి, మష్రూం వంటి ఆహారం చేర్చుకోవాలి. రంగురంగుల కూరగాయలు కనిపించేలా రెయిన్‌బో వెజిటబుల్స్‌ను జోడించాలి. రెడ్, యల్లో, గ్రీన్ బెల్‌పెప్పర్, క్యారట్, కుకుంబర్ వంటి కలర్‌ఫుల్ పదార్థాలతో సలాడ్‌ను తయారుచేసుకోవాలి.
వీటిలో ఉండే కెరోటినాయిడ్స్ పలు విటమిన్లు శరీరానికి లభించేలా చేస్తాయి. ఆరంజ్, లెమన్, బెర్రీస్ వంటి సిట్రస్ పండ్లను సలాడ్స్‌లో భాగం చేసుకోవాలి. వీటిలో ఉండే కొన్ని అత్యవసర పోషకాలు శరీరానికి ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుస్తాయి. సలాడ్స్‌లో రుచిని పెంచడంతో పాటు ఫ్లేవర్‌ను తీసుకువచ్చేందుకు బాదం, వాల్‌నట్స్, సన్‌ఫ్లవర్ సీడ్స్ వంటి నట్స్, సీడ్స్‌ను జోడించాలి.



# అజీర్తితో బాధపడుతున్నారా.. ఈ ఫుడ్‌ను ట్రై చేయండి..!



వంటకాల్లో వాడే పుదీనా ఆయా డిష్‌లకు రుచిని అందించడమే కాకుండా ఆరోగ్యానికీ ఎంతో మేలు చేస్తుంది. పుదీనాతో జీర్ణక్రియ మెరుగవడంతో పాటు వికారాన్ని తగ్గించడం నుంచి మెదడను ఉత్తేజితం చేయడం వరకూ ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది.
ఇక ఎంతోమంది ఇష్టంగా తినే పుదీనా పచ్చడి టేస్టీగా ఉండటంతో పాటు ఆరోగ్యానికి ఉపయోగకరమని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఎన్నో పోషకాలు ఉండే పుదీనాతో డైజెషన్ మెరుగుపడటంతో పాటు జలుబు, దగ్గు నుంచి ఊరట కలుగుతుంది.
దుర్వాసనతో బాధపడే వారికీ పుదీనాతో చేసిన ఆహార పదార్థాలతో రిలీఫ్ కలుగుతుంది. పుదీనా ఆలు కర్రీ వంటి వెరైటీ రెసిపీలతో మింట్ ఫ్లేవర్‌తో పాటు పిల్లలు, పెద్దలు ఇష్టంగా ఆరగిస్తారు. పుదీనా ఆలు కర్రీలను రోటీలు, అన్నం, నాన్‌లతో కలిపి తీసుకుంటే ఎంతో రుచిగా ఉంటుంది.



# ఉగాదికే లోకేష్ సీఎం

ఎక్స్‌క్లూజివ్ నేటిధాత్రి exclusive








▸▸పాలనా పరంగా డైనమిక్ మినిస్టర్





- కేంద్ర ఆర్థిక శాఖ మంత్రిగా చంద్రబాబు నాయుడు
- ఏక కాలంలో రెండు అనూహ్య పరిణామాలు
- భవిష్యత్తు టిడిపికి లోకేష్‌తోనే నవశకం
- కూటమి అధికారంలోకి రావడానికి లోకేష్ పాదయాత్ర దోహదం
- పార్టీకి పూర్వ వైభవం తేవడంలో లోకేష్ పాత్ర ఎంతో కీలకం
- మంత్రిగా లోకేష్‌కు గతంలోనే సుదీర్ఘ అనుభవం
- పాలనా పరంగా డైనమిక్ మినిస్టర్
- తెలుగు దేశం మరో వందేళ్ళు బతకాలంటే లోకేష్ సీఎం కావాలి
- ఇప్పుడు కాకపోతే ఇక ఎప్పటికీ లోకేష్ సీఎం కాలేరు
- ములాయం సింగ్‌ను ఆదర్శంగా తీసుకోవాలి
- అఖిలేష్‌ను ముఖ్యమంత్రి చేసినట్లుగా లోకేష్‌ను సీఎం చేయాలి
- కేసీఆర్ చేసిన తప్పు చంద్రబాబు చేయొద్దు
- సోనియా గాంధీకి ముందు చూపు లేకపోవడం వల్లనే రాహుల్ ప్రధాని కాలేదు
- తెలంగాణలో కేటీఆర్ పరిస్థితి చూస్తున్నాం
- జాతీయ స్థాయిలో రాహుల్ పడుతున్న కష్టం చూస్తూనే వున్నాం
- అవకాశం వున్నప్పుడు సరైన నిర్ణయం తీసుకోకపోతే తర్వాత ఎంత మథనపడినా ఫలితం వుండదు
- చంద్రబాబు జాతీయ రాజకీయాల మీద దృష్టి సారించాలి
- చంద్రబాబు కనుసన్నల్లో లోకేష్ రాటుదేలాలి
- ఆనాడు చంద్రబాబు సీఎం కాకపోతే తెలుగు దేశం ఇప్పటి దాకా వుండేది కాదు
- ఇప్పుడు లోకేష్‌ను సీఎం చేయకపోతే భవిష్యత్తులో తెలుగు దేశం గురించి చెప్పుకోవడానికి ఏమీ ఉండదు
- కూటమిలో లుకలుకలు రాకముందే లోకేష్‌ను సీఎం చేయాలి
- చంద్రబాబు జాతీయ రాజకీయాలలో కీలక భూమిక పోషించాలి



హైదరాబాద్,నేటిధాత్రి:

ఈ ఏడాది ఆంధ్ర ప్రదేశ్ రాజకీయాల్లో నవ శకం రానున్నది. యువతరానికి ఎనలేని ప్రాధాన్యత దక్కనున్నది. తెలుగుదేశం పార్టీ మరో వందేళ్ల చరిత్రకు పునాది పడనుంది. భవిష్యత్తు తరాలలో కూడా తెలుగుదేశం పార్టీ చెరగని ముద్ర వేసేందుకు అడుగులు వేయనుంది. అందుకు ముందడుగుగా ఏపి ప్రభుత్వంలో కీలక భూమిక పోషిస్తున్న ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి లోకేష్ త్వరలో ముఖ్యమంత్రి పదవిలో కొలువదీరబోతున్నారు. ఇది విశ్వసనీయ సమాచారమే కాదు. పక్కా సమాచారం కూడా. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాజ్యసభకు వెళ్లే అవకాశం వుంది. అంతే కాకుండా ఎన్డీయేలో కేంద్ర ఆర్ధిక మంత్రిగా బాధ్యతలు స్వీకరించే అవకాశం వుంది. కుప్పం స్దానానికి రాజీనామా చేసి, నారా బ్రాహ్మణిని కుప్పం ఎమ్మెల్యే చేసే ఆలోచనలు చేస్తున్నారు. లోకేష్‌ను ముఖ్యమంత్రిని చేయడానికి ఇదే సరైన సమయం. ఇప్పుడు కాకపోతే మరెప్పుడూ కాదు..అన్నట్లు ఈ ఉగాదికే ముహూర్తం ఏర్పాటు చేస్తున్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం తమ్ముళ్లు మంత్రి లోకేష్‌కు ఉప ముఖ్యమంత్రి పదవి ఇవ్వాలని కోరుతున్నారు. ఇది క్రమంగా ముఖ్యమంత్రి పదవి ఇవ్వాలని అడగడానికి ఒక సంకేతం. రాజ్యాంగ పరంగా అటు కేంద్రంలో గాని, ఇటు రాష్ట్రంలో గాని ఉప ముఖ్యమంత్రి పదవి అనేది ఆరో వేలు లాంటిది. కేవలం పేరుకే ఉప ముఖ్యమంత్రి మాత్రమే. అదనంగా వుండే అధికారాలు ఏమీ వుండవు. గతంలోనూ కూడా సామాజిక సమీకరణాల నేపధ్యంలో ఉప ముఖ్యమంత్రి పదవులు కట్టబెట్టడం జరిగింది. దాని వల్ల ఒరిగేదేమీ వుండదు. అదనంగా ప్రొటోకాల్ కూడా వుండదు. సభలు, సమావేశాలలో పిలుచుకునేందుకు మాత్రమే ఉపయోపగపడుతుంది. ఉప ముఖ్యమంత్రి పదవి చేపడిన తర్వాత ముఖ్యమంత్రి పదవే అన్నదానికి ఎలాంటి నిబంధన లేదు. నిబద్ధత కూడా ఎక్కడ వుండదు. అయినా భవిష్యత్తు తెలుగుదేశం పార్టీని దృష్టిలో వుంచుకొని లోకేష్‌కు ముఖ్యమంత్రి పదవి బాధ్యతలు అప్పగిస్తే అనేక అద్భుతాలు చూడొచ్చు. ముఖ్యంగా అమరావతి నిర్మాణం. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేకంగా దగ్గరుండి పర్యవేక్షించాల్సిన అవసరం లేదు. ఆయనకు వున్న అనుభవంతో అమరావతి నిర్మాణాన్ని చాలెంజ్‌గా తీసుకోవాల్సిన అవసరం కూడా రాదు. కాని యువ నాయకుడు భవిష్యత్తు తరాలకు వారదిగా నిలవాల్సిన లోకేష్ ఇప్పటికే పాలనపై ఎంతో పట్టు సాదించారు. కార్యకర్తలను ఎంతో గొప్పగా సమన్వయం చేస్తున్నారు. యువతకు ప్రోత్సాహం కల్పిస్తున్నారు. పెద్దఎత్తున యువతను ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నారు. అటు పార్టీ మీద పట్టు, ఇటు పాలనాపరమైన అనుభవం కూడా పూర్తి స్థాయిలో సాదించారు. ఇక భవిష్యత్తులో పార్టీకి భరోసాగా, అమరావతి లాంటి గొప్ప నిర్మాణాన్ని లోకేష్ చాలెంజ్‌గా తీసుకొని పూర్తి చేస్తే వచ్చే యాభై ఏళ్ల వరకు లోకేష్ నాయకత్వం ప్రజలు కోరుకుంటుంటారు. నిరంతర రాజకీయ స్రవంతిలో వెలుగుతూ వుంటారు. ఒక్కసారి దేశంలోని రాజకీయ చరిత్ర నాయకుల నిర్ణయాలను అవలోకనం చేసుకోవాల్సిన అవసరం వుంది. ముఖ్యమంత్రులుగా పనిచేసిన నాయకులు తమ వారసులను ముఖ్యమంత్రులుగా పదవుల అప్పగించడం వల్ల పార్టీలు ఇంకా మనుగడలో ఉన్నాయి. ముందు తెలుగుదేశం పార్టీ స్ధాపకుడు ఎన్టీఆర్ తర్వాత ఎవరు? అన్న ప్రశ్న ఉత్పన్నం కాకముందే, ఆ పార్టీని కాపాడిన నాయకుడు చంద్రబాబు నాయుడు. ఆనాడు చంద్రబాబు నాయుడు ఆ కఠిన మైన నిర్ణయం తీసుకోకపోతే ఈ రోజు తెలుగుదేశం పార్టీ అనే రాజకీయ ఉత్తుంగతరంగం వుండేది కాదు. తెలుగు ప్రజల భవిష్యత్తు కోసం, తెలుగుదేశం పార్టీ మరో వందేళ్ల చరిత్ర కోసం చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయం నలభైఏళ్లుగా అప్రతిహతంగా వెలుగుతోంది. ఉమ్మడి రాష్ట్రంలో ఒకసారి, రాష్ట్రం విడిపోయిన తర్వాత కూడా రెండుసార్లు తెలుగుదేశం పార్టీ అదికారంలోకి రాగలిగింది. లేకుంటే తెలుగుదేశం పార్టీ ఒకటుండేదని చెప్పుకోవాల్సి వచ్చేది. భవిష్యత్తులో కూడ మరో వందేళ్ల ప్రస్తానం తెలుగుదేశం పార్టీ కొనసాగించాలంటే ఇప్పటికిప్పుడు తీసుకోవాల్సిన నిర్ణయం లోకేష్‌ను ముఖ్యమంత్రి చేయడం ఒక్కటే పరిష్కారం. ముఖ్యమంత్రులుగా పనిచేసిన బలమైన నాయకులు ముందు చూపుతో కొంత మంది నాయకులు తీసుకున్న నిర్ణయాల మూలంగా ఆయా రాష్ట్రాలలో ఆ పార్టీలు ఒ వెలుగు వెలుగుతున్నాయి. జాతీయ పార్టీలను తట్టుకొని నిలబడుతున్నాయి. హర్యానాలో ఐఎన్‌డిఎల్( ఇండియన్ నేషనల్ లోక్‌దళ్) దేవీలాల్ కుమారుడు ఓం ప్రకాశ్ చౌతాల కూడా ముఖ్యమంత్రి కాగలిగారు. జార్ఖండ్ ముక్తి మోర్చ శిబూ సోరెన్ కుమారుడు హేమంత్ సోరేన్ ముఖ్యమంత్రిగా కొనసాగుతున్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో కూడా మళ్లీ గెలిచి ముఖ్యమంత్రి అయ్యారు. ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా పలు మార్లు పనిచేసిన ములాయం సింగ్ యాదవ్ ముందు చూపుతో ఆయన కుమారుడు అఖిలేష్ యాదవ్‌ను ముఖ్యమంత్రిని చేశారు. దాంతో ఆ పార్టీ ఇప్పటికీ ఉత్తర ప్రదేశ్‌లో బిజేపిని బలంగా ఢీకొడుతూ వుంది. బలమైన ప్రాంతీయ పార్టీగా వెలుగొందుతోంది. ఇలా కాకుండా ముఖ్యమంత్రులుగా పనిచేసిన కొందరు నాయకులు తమ వారసులకు ముఖ్యమంత్రి పదవి అప్పగించపోవడం వల్ల ఇబ్బందులు పడిన పార్టీలు కూడా వున్నాయి. అయితే రాజకీయాలంటే ఆ గతం వేరు..ఇప్పుడు వేరు. గతంలో సైద్ధాంతిక విబేదాలు మాత్రమే రాజకీయాల్లో వుండేవి. అవి ఇప్పుడు వ్యక్తిగత విభేదాల దాకా వెళ్తున్నాయి. ఒక పార్టీ నాయకుడు మరో పార్టీ నాయకుడిని అణిచివేసే రాజకీయాలు సాగుతున్నాయి. తమిళనాడు ముఖ్యమంత్రిగా పలు మార్లు పనిచేసిన కరుణానిధి ఆయన బతికున్నప్పుడు, ముఖ్యమంత్రిగా పనిచేస్తున్నప్పుడే వారసులకు ఆ పదవి అప్పగించకపోవడం వల్ల తర్వాత తరం ఎన్ని ఇబ్బందులు ఎదురయ్యాయో చూస్తూనే వున్నాం. నిజానికి స్టాలిన్ గత ఇరవై ఏళ్ల క్రితమే ముఖ్యమంత్రి కావాల్సింది. కాని కరుణానిధికి ముందు చూపు లేకపోవడం మూలంగా స్టాలిన్ సుధీర్ఘ కాలం పాటు ముఖ్యమంత్రి పదవి కోసం ఎదురుచూడాల్సి వచ్చింది. 50 ఏళ్లలో కావాల్సిన ముఖ్యమంత్రి 70 సంవత్సరాల వయసులో పదవిని అందుకున్నాడు. యువతరంలో ఆయనకు వున్న ఆలోచనలు, ఆశయాలు అన్నీ ఆవిరి అయిన తర్వాత స్టాలిన్ ముఖ్యమంత్రి అయ్యారు. తన చిరకాల కోరిక ఇంత కాలానికి తీరిందని సంతోషపడాలో, ఇంత కాలానికి ముఖ్యమంత్రి అయినా సాధించిన పేరు ఏమీ లేకుండాపోయింది. స్టాలిన్ కుమారుడికి కూడా ఇదే పరిస్థితి ఎదురయ్యే అవకాశాలున్నాయి. వచ్చే ఎన్నికల్లో మళ్లీ డిఎంకె గెలిస్తే తప్ప స్టాలిన్ కుమారుడు ఉదయనిధి ముఖ్యమంత్రి కాలేరు. ఒక వేళ రానున్న ఎన్నికల్లో డిఎంకె ఓడిపోతే, మళ్లీ డిఎంకె ఎప్పుడు అధికారంలోకి వస్తుందో ఎవరూ చెప్పలేరు. గతంలో సోనియా గాంధీ అదే పొరపాటు చేశారు. యూపియే1లో మన్మోహన్ సింగ్‌ను ప్రధానిని చేసినా, 2009లో యూపిఏ2 సమయంలో రాహుల్ గాంధీని ప్రదాని చేస్తే బాగుండేది. బిజేపి ఇంతగా పుంజుకుంటుందని అంచనా వేయలేదు. ఒక వేళ ఒక దఫా బిజేపి అధికారంలోకి వచ్చినా, ఐదేళ్ల తర్వాత మళ్లీ మనదే అధికారం అని అతివిశ్వాసంతో సోనియా గాంధీ ఆ సమయంలో సరైన నిర్ణయం తీసుకోలేదు. ఇప్పుడు అధికారంలోకి రావడానికి ఎంత ఇబ్బందులు పడుతున్నారో చూస్తూనే వున్నాం. వచ్చే ఎన్నికల్లోనైనా కాంగ్రెస్ అదికారంలోకి వస్తుందన్న నమ్మకం లేదు. అలాగే తెలంగాణలో కూడా కేసిఆర్ ఇదే అతివిశ్వాసంతో కేటిఆర్‌ను ముఖ్యమంత్రిని చేయలేదు. మళ్లీ మనదే అదికారం అనుకొని కలలు గని నిండా మునిగారు. బిఆర్‌ఎస్ శ్రేణులంతా కేటిఆర్‌ను ముఖ్యమంత్రిని చేయాలని ఎంత ఒత్తిడి చేసినా కేసిఆర్ వినిపించుకోలేదు. పట్టించుకోలేదు. గత ఎన్నికల్లో బిఆర్‌ఎస్ ఓడిపోయింది. వచ్చే ఎన్నికల్లో గెలుస్తుందన్న నమ్మకం లేదు. బిజేపి కాచుకొని కూర్చున్నది. మరో నాలుగేళ్ల వరకు పరిస్థితులు ఎలా వుంటాయో చెప్పలేం. రేవంత్‌రెడ్డి ఈ నాలుగేళ్లలో ఇచ్చిన హామీలను అమలు చేస్తే, బిఆర్‌ఎస్‌కు వచ్చే ఎన్నికల్లో గత ఎన్నికల్లో వచ్చిన సీట్లు కూడా వచ్చే అవకాశం లేదు. ఎందుకంటే పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు బిఆర్‌ఎస్‌కు కనీసం ఒక్క సీటు కూడా ఇచ్చేందుకు ఇచ్చేందుకు ఇష్టపడలేదు. పదేళ్ల పాటు అధికారంలో వున్న బిఆర్‌ఎస్ పార్లమెంటు ఎన్నికల్లో మూడో స్ధానానికి చేరింది. ఇప్పుడు ఎంత మొత్తుకున్నా కేటిఆర్ ముఖ్యమంత్రి అయ్యే అవకాశంలేదు. అదే కేటిఆర్‌ను గతంలోనే ముఖ్యమంత్రిని చేస్తే మాజీ ముఖ్యమంత్రిగా ఆయన స్థానం మరోలా వుండేది. అందుకే లోకేష్‌ను ఎంత తొందరగా ముఖ్యమంత్రిని చేస్తే తెలుగుదేశం పార్టీకి అంత మంచింది.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999